

# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

GST No.37ACDFM5465G1Z1

RNI-APTEL/2012/46499

No: KNL/3`78(D)/2026`2028

జర్నలిస్టుల భద్రతకు ప్రత్యేక రక్షణ చట్టం తీసుకురావాలి,




Published From : KURNOOL circulated at Nandyal,Srikakulam,VishakaPatanam,Vijayanagaram,East Godavari ,West Godavari, Krishna, Guntur,Prakasam, Nellore,Chittoor, Kurnool,Kadapa,Anantapuram, Hyderabad

ఎడిటర్ : ఎం. మహేష్ యాదవ్ సంపుటి -14 సంచిక - 215 పేజీలు - 08 వెల - 05/- శనివారం 01-08-2026


## సిక్కోలుకు 'భోగాపురం' ప్రగతి



- భోగాపురంలో ప్రారంభానికి సిద్ధమైన ఎయిర్‌పోర్టు
- నేడు ప్రధాని మోదీ చేతుల మీదుగా ఎయిర్‌పోర్ట్ ప్రారంభం
- లాజిస్టిక్ హబ్‌గా అభివృద్ధి
- పలాస జీడి, మత్స్య సంపద ఎగుమతులకు మహర్దశ
- ప్రత్యక్ష, పరోక్షంగా ఉపాధి అవకాశాలెన్నో

శ్రీకాకుళం, జూలై 31 ఉత్తరాంధ్ర రూపురేఖలు మార్చే భారీ ప్రాజెక్టు 'భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం' ప్రారంభోత్సవానికి సర్వం సిద్ధమైంది. ప్రధాని నరేంద్ర మోదీ ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్టును శనివారం లాంఛనంగా ప్రారంభించి జాతికి అంకితం చేయనున్నారు. భౌగోళికంగా ఈ ఎయిర్ పోర్టు విజయనగరం జిల్లాలో ఏర్పాటైనప్పటికీ.. దీనివల్ల అత్యధికంగా ప్రత్యక్షంగా.. పరోక్షంగా లబ్ధి పొందేది మాత్రం మన జిల్లానే అని చెప్పవచ్చు. సిక్కోలు ప్రగతి రథచక్రాలకు.. ఈ విమానాశ్రయం సరికొత్త వేగం అందించనుంది. జిల్లాను పారిశ్రామికంగా, పర్యాటకంగా పరుగులు పెట్టించనుంది.

**సముద్రం, ఆకాశం.. ఒకేసారి...!**

జిల్లాలో శరవేగంగా రూపుదిద్దుకుంటున్న మూలపేట గ్రీన్‌ఫీల్డ్ పోర్టుకు, భోగాపురం ఎయిర్ పోర్టుకు మధ్య జరగనున్న అనుసంధానం జిల్లా ముఖచిత్రాన్ని సమూలంగా మార్చేయనుంది. మూలపేట పోర్టు నుంచి భోగాపురం వరకు ప్రతిపాదించిన ఆరులేన్ల హైవే నిర్మాణంతో కనెక్టివిటీ అమాంతం పెరగనుంది. ఒకపక్క మూలపేట పోర్టు ద్వారా జల రవాణా, మరోపక్క భోగాపురం ద్వారా వాయు రవాణా... సౌకర్యాలు ఒకేసారి అందుబాటులోకి వస్తుండటంతో జిల్లా అతిపెద్ద లాజిస్టిక్ హబ్‌గా మారే అవకాశం ఉంది. భోగాపురం విమానాశ్రయం.. రణస్థలం నుంచి కూతవేటు దూరంలోనే ఉంటుంది. విశాఖపట్నం ఎయిర్ పోర్టుకు వెళ్లాలంటే జిల్లా వాసులు గంటల తరబడి ప్రయాణించాల్సి వచ్చేది. ఇప్పుడు ఆ ట్రాఫిక్ కష్టాలు తప్పుతాయి. రణస్థలం, పైడిభీమవరం పారిశ్రామిక వాడలకు ఇది అత్యంత సమీపంలో ఉండటం వల్ల జిల్లాకు

మిగతా 2లో

## తెలంగాణలో పెట్టుబడులకు సీఎం రేవంత్ ఆహ్వానం

● న్యూయార్క్ తో ?పోటీపడే వాతావరణం తెలంగాణ సొంతం ● భారత ఫ్యూచర్ సిటీలో ప్రపంచ ప్రఖ్యాత 500 కంపెనీలు ● 2037 నాటికి ఒక ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ లక్ష్యం ● ఏఐ సునామీని తట్టుకునేలా నైపుణ్య అభివృద్ధిపై దృష్టి ● సీఐఐ ప్రతినిధులతో సీఎం రేవంత్ రెడ్డి



హైదరాబాద్ 'రండి...తెలంగాణలో పెట్టుబడులు పెట్టండి. మీకు పూర్తి సహకారమందిస్తాం. తెలంగాణ అంటేనే వ్యాపారం. న్యూయార్క్ తో పోటీపడే వాతావరణం తెలంగాణలో ఉంది .' అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సిఐఐ ఉత్తర భారత ప్రతినిధులతో అన్నారు. తెలంగాణలోని ప్రజా ప్రభుత్వం పెట్టుబడులకు రక్షణగా నిలుస్తుందని సీఎం హామీ ఇచ్చారు. శుక్రవారం హైదరాబాద్ లో సీఐఐ ఉత్తర భారత ప్రతినిధులతో సీఎం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం తెచ్చిన కాంగ్రెస్ పార్టీ 140 ఏళ్లుగా విజయవంతంగా కొనసాగుతున్నట్లే, సీఐఐ కూడా 130

మిగతాది 2లో



## ఆస్ట్రేలియా మంత్రికి స్వాగతం పలికిన నారా లోకేశ్...

- ఆంధ్రప్రదేశ్‌లో పర్యటిస్తున్న ఆస్ట్రేలియా సహాయ మంత్రి జూలియన్ హిల్
- గన్నవరం ఎయిర్‌పోర్టులో ఘన స్వాగతం పలికిన మంత్రులు లోకేశ్, టీజీ భరత్
- అంతర్జాతీయ విద్య, పెట్టుబడులే ప్రధాన అజెండాగా చర్చలు

## నేడు మోదీ చేతుల మీదుగా భోగాపురం ఎయిర్ పోర్ట్ ప్రారంభోత్సవం.



- ఆగస్టు 1న ఏపీ, కర్ణాటక రాష్ట్రాల్లో ప్రధాని నరేంద్ర మోదీ పర్యటన
- భోగాపురం నుంచి రూ.17,900 కోట్ల ప్రాజెక్టులకు శ్రీకారం
- భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయాన్ని ప్రారంభించనున్న ప్రధాని
- విశాఖలో సెమీకండక్టర్ ప్లాంట్‌తో పాటు పలు విద్యుత్, జాతీయ రహదారుల ప్రాజెక్టులకు శంకుస్థాపన
- ఏపీ పర్యటన అనంతరం కర్ణాటకకు పయనం

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రేపు (ఆగస్టు 1) ఆంధ్రప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాల్లో పర్యటించనున్నారు. ఈ పర్యటనలో భాగంగా ఏపీలో సుమారు రూ.17,900 కోట్లకు పైగా విలువైన పలు కీలక అభివృద్ధి ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయనున్నారు. విజయనగరం జిల్లా భోగాపురం ఎయిర్ పోర్ట్ ప్రారంభోత్సవం ప్రధాని షెడ్యూల్ లో కీలకంగా నిలవనుంది. మోదీ పర్యటనకు సంబంధించిన అధికారిక ప్రకటనను ప్రధానమంత్రి కార్యాలయం (పీఎంఓ) విడుదల చేసింది. ఈ పర్యటన ఉత్తరాంధ్ర ప్రాంత ఆర్థిక ప్రగతికి గణనీయమైన ఊపునిస్తుందని భావిస్తున్నారు. అధికారిక షెడ్యూల్ ప్రకారం, ఆగస్టు 1న ఉదయం 10:45 గంటలకు ప్రధాని మోదీ ప్రత్యేక విమానంలో ఢిల్లీ నుంచి నేరుగా భోగాపురం ఎయిర్‌పోర్టుకు చేరుకుంటారు. అక్కడ ఆయనకు గవర్నర్ ఎస్. అబ్దుల్ నజీర్, ముఖ్యమంత్రి చంద్రబాబు స్వాగతం పలుకుతారు. ఉదయం 10:58 గంటలకు ప్రధాని టెర్మినల్ భవనాన్ని ప్రారంభించి, అనంతరం గవర్నర్, ముఖ్యమంత్రి,

మిగతాది 2లో

## పెద్ది సుదర్శన్ రెడ్డి అంత్యక్రియల్లో హరీశ్ రావు కన్నీటిపర్యంతం



- నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి గుండెపోటుతో కన్నుమూత
- ఉద్యమ సహచరుడి మరణం తీరని లోటన్న బీఆర్ఎస్ అధినేత కేసీఆర్
- అంతిమయాత్రకు భారీగా తరలివచ్చిన బీఆర్ఎస్ శ్రేణులు, అభిమానులు

బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి (51) అంత్యక్రియలు శుక్రవారం ముగిశాయి. తన ఆప్తమిత్రుడిని కడసారి చూసి మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్ రావు తీవ్ర భావోద్వేగానికి గురయ్యారు. అంతిమయాత్రలో ఆయన కన్నీటిపర్యంతమయ్యారు. బీఆర్ఎస్ కార్యకర్తలు, నేతలు, అభిమానులు భారీ సంఖ్యలో తరలివచ్చి దివంగత నేతకు తుది వీడ్కోలు పలికారు. గురువారం రాత్రి సికింద్రాబాద్‌లోని యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతూ పెద్ది సుదర్శన్ రెడ్డి తుదిశ్వాస విడిచారు. జూలై 26న హనుమకొండలోని తన నివాసంలో ఆయనకు ఛాతీలో నొప్పి రావడంతో స్థానిక ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. అక్కడ ఆయనకు గుండెపోటు వచ్చినట్లు నిర్ధారించిన వైద్యులు, అత్యవసర చికిత్స అందించారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం సికింద్రాబాద్ యశోద ఆసుపత్రికి తరలించగా, వెంటిలేటర్‌పై చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి ఆయన కన్నుమూశారు. ఆయన భౌతికకాయాన్ని తొలుత హనుమకొండకు తీసుకువచ్చి అమరవీరుల స్థూపం వద్ద నివాళులర్పించారు. అనంతరం నర్సంపేట



మిగతాది 2లో

## మాజీ మంత్రి అప్పలరాజుకు బెయిల్ నిరాకరణ

● కొడుకు చేసిన యాక్సిడెంట్ కేసులో సాక్ష్యాల తారుమారు ఆరోపణలు ● అనుచరుడితో తప్పుడు లొంగుబాటు నాటకం ఆడినట్లు అభియోగం ● సీసీటీవీ ఫుటేజీతో బయటపడిన అసలు నిజం ● ప్రస్తుతం అంపోలు జైల్లో రిమాండ్‌లో ఉన్న అప్పలరాజు



మాజీ మంత్రి, వైసీపీ నేత సీదిరి అప్పలరాజుకు కోర్టులో చుక్కెదురైంది. తన కుమారుడు చేసిన రోడ్డు ప్రమాదం కేసుకు సంబంధించి సాక్ష్యాధారాలను తారుమారు చేశారన్న ఆరోపణలపై అరెస్టయిన ఆయనకు న్యాయస్థానంలో ఎదురుదెబ్బ తగిలింది. సీదిరి అప్పలరాజు దాఖలు చేసుకున్న బెయిల్ పిటిషన్‌ను కోర్టు శుక్రవారం కొట్టివేసింది. దీంతో ఆయన జైల్లోనే కొనసాగాల్సిన పరిస్థితి ఏర్పడింది. వివరాల్లోకి వెళితే.. జులై 10వ తేదీన శ్రీకాకుళం జిల్లా కాశీబుగ్గ పాత జాతీయ రహదారిపై అప్పలరాజు కుమారుడు ఆరవ్ వర్మ నడుపుతున్న బైక్, దానయ్య (45) అనే గొర్రెల కాపరిని ఢీకొట్టింది. ఈ దుర్ఘటనలో దానయ్య

మిగతాది 2లో

## జెన్ జీ, ఇంజనీరింగ్ విద్యార్థులను అవమానిస్తారా?

- ఉపాధ్యాయుల సమావేశంలో విద్యార్థులను రేవంత్ అవమానించారన్న కిషన్ రెడ్డి
- విద్యార్థులను క్రిమినల్స్‌తో పోల్చడం సరికాదని వ్యాఖ్య
- విద్యా వ్యవస్థను బలోపేతం చేయడంపై దృష్టి పెట్టాలని హితవు

2



ఇటీవల ఉపాధ్యాయులతో నిర్వహించిన సమావేశంలో తెలంగాణ ముఖ్యమంత్రి

## హైడ్రా నుంచి రంగనాథ్‌ను వెంటనే బదిలీ చేయండి

- లోతుకుంట భూముల వివాదంలో కోర్టు ఆదేశాలను ఉల్లంఘించారని ఆగ్రహం
- వివాదాస్పద స్థలంలోకి సిబ్బందితో వెళ్లడం చట్టవిరుద్ధమని స్పష్టం
- వ్యక్తుల ఆధిపత్యం పెరిగితే ప్రజాస్వామ్యానికి ప్రమాదమని వ్యాఖ్య
- హైడ్రా కమిషనర్ రంగనాథ్‌పై తెలంగాణ హైకోర్టు ఇటీవల తీవ్ర ఆగ్రహం




2

# నేడు మోదీ చేతుల మీదుగా భోగాపురం ఎయిర్ పోర్ట్ ప్రారంభోత్సవం...

అధికారిక షెడ్యూల్ ప్రకారం, ఆగస్టు 1న ఉదయం 10:45 గంటలకు ప్రధాని మోదీ ప్రత్యేక విమానంలో ఢిల్లీ నుంచి నేరుగా భోగాపురం ఎయిర్‌పోర్టుకు చేరుకుంటారు. అక్కడ ఆయనకు గవర్నర్ ఎస్. అబ్దుల్ నజీర్, ముఖ్యమంత్రి చంద్రబాబు స్వాగతం పలుకుతారు. ఉదయం 10:58 గంటలకు ప్రధాని టెర్మినల్ భవనాన్ని ప్రారంభించి, అనంతరం గవర్నర్, ముఖ్యమంత్రి, ఇతర ప్రముఖులతో కలిసి విమానాశ్రయంలోని సౌకర్యాలను పరిశీలిస్తారు. ఆ తర్వాత, ప్రధాని ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఓపెన్-టాప్ వాహనంలో బహిరంగ సభా ప్రాంగణానికి బయలుదేరుతారు. మార్గమధ్యలో 13,500 మందికి పైగా గిరిజన మహిళలు, విద్యార్థులు సంప్రదాయ 'ధింసా' నృత్యంతో ఆయనకు ఘన స్వాగతం పలకనున్నారు. ఉదయం 11:30 గంటల నుంచి మధ్యాహ్నం 12:55 గంటల వరకు ప్రధాని బహిరంగ సభలో ప్రసంగిస్తారు. అనంతరం మధ్యాహ్నం 1:10 గంటలకు కర్ణాటక పర్యటనకు పయనమవుతారు.

**రికార్డు సమయంలో నిర్మాణం.. అంతర్జాతీయ ప్రమాణాలు**

ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యం (ౡౡ) పద్ధతిలో జీఎంఆర్ విశాఖపట్నం ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ లిమిటెడ్ (+ఎ×ూూ) ఈ ప్రాజెక్టును అభివృద్ధి చేసింది. దేశంలోనే అత్యంత వేగంగా పూర్తయిన గ్రీన్‌ఫీల్డ్ విమానాశ్రయాల్లో ఒకటిగా ఇది నిలిచింది. నిర్దేశిత గడువు కంటే ఐదు నెలల ముందే నిర్మాణం పూర్తి కావడం విశేషం. ఇప్పటికే ఈ విమానాశ్రయానికి డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (ఱ+జూ) నుంచి ఏరోడ్రోమ్ లైసెన్స్‌తో పాటు భద్రత, అగ్నిమాపక, పర్యావరణ అనుమతులు లభించాయి. మొదటి దశలో ఏటా 60 లక్షల మంది ప్రయాణికులకు సేవలందించే సామర్థ్యంతో టెర్మినల్‌ను నిర్మించారు. భవిష్యత్తులో ఈ సామర్థ్యాన్ని 4 కోట్ల మందికి పెంచేలా మాస్టర్ ప్లాన్ రూపొందించారు. మొత్తం 2,703 ఎకరాల్లో విస్తరించిన ఈ ప్రాజెక్టులో 2,203 ఎకరాల్లో విమానాశ్రయం, మిగిలిన ప్రాంతంలో ఏవియేషన్ హబ్, ఏవియేషన్ యూనివర్సిటీ, ఎడ్యుసిటీ, వాణిజ్య, నివాస సముదాయాలు ఏర్పాటు చేయనున్నారు.

**విమానాశ్రయం ప్రత్యేకతలు**

ఈ విమానాశ్రయంలో 3,800 మీటర్ల పొడవైన 'కోడ్-జు' రన్‌వేను నిర్మించారు. దీనివల్ల బోయింగ్ 777, 787 డ్రీమ్‌లైనర్, ఎయిర్‌బస్-ూ330,-ూ340 వంటి భారీ విమానాలు కూడా సులభంగా రాకపోకలు సాగించవచ్చు. అత్యాధునిక ఎయిర్‌ఫీల్డ్ లైటింగ్, నావిగేషన్ వ్యవస్థలు, స్వీయ-బ్యాగేజ్ డ్రాప్, స్మార్ట్ సర్వైలెన్స్ వంటి ఆధునిక టెక్నాలజీతో ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు కల్పించారు. ఉత్తరాంధ్ర ఎగుమతుల వ్యవస్థను బలోపేతం చేసేందుకు ఏటా 25,000 మెట్రిక్ టన్నుల సామర్థ్యంతో కార్గో టెర్మినల్‌ను నిర్మించారు. ఫార్మా, సముద్ర ఉత్పత్తుల వంటి వాటి రవాణా కోసం ప్రత్యేక కోల్డ్-చైన్ సౌకర్యాలు కూడా ఉన్నాయి. విశాఖపట్నం పోర్టు, పారిశ్రామిక కారిడార్లతో అనుసంధానం కావడం ద్వారా భోగాపురం తూర్పు తీరంలో కీలకమైన ఎయిర్ కార్గో, లాజిస్టిక్స్ హబ్‌గా మారనుంది. పర్యావరణ హితంగా ఉండేలా 'లీడ్ ప్లాటినం' ప్రమాణాలతో, 30 శాతం నీటి అవసరాలను రీసైకిల్ చేసిన నీటితో తీర్చేలా దీన్ని తీర్చిదిద్దారు. సముద్ర జీవి 'ఎగిరే చేప' ఆకారంలో టెర్మినల్ భవనాన్ని, పైకప్పులో 'రంగవల్లి' డిజైన్లను పొందుపరిచి స్థానిక సంస్కృతికి పెద్దపీట వేశారు. ఈ ప్రాజెక్ట్ కోసం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం భూసేకరణ, రహదారులు, విద్యుత్, నీటి సరఫరా వంటి మౌలిక వసతుల కోసం రూ.1,583 కోట్లు పెట్టుబడిగా పెట్టింది. ఈ విమానాశ్రయం ద్వారా ఉత్తరాంధ్ర జిల్లాలైన విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళంతో పాటు పొరుగు రాష్ట్రాలకు కూడా కనెక్టివిటీ గణనీయంగా మెరుగుపడుతుంది. పర్యాటకం, లాజిస్టిక్స్, ఐటీ, ఏరోస్పేస్, రక్షణ, తయారీ రంగాల్లో కొత్త అవకాశాలకు ఇది ఊతమిస్తుందని ప్రభుత్వం ఆశాభావం వ్యక్తం చేసింది.

**సెమీకండక్టర్, విద్యుత్ ప్రాజెక్టులు**

రాష్ట్ర పారిశ్రామిక రంగంలో మరో కీలక ముందడుగుగా, విశాఖపట్నంలో ఏర్పాటు చేయనున్న ఆంధ్రప్రదేశ్‌లోని తొలి సెమీకండక్టర్ తయారీ యూనిట్‌కు ప్రధాని శంకుస్థాపన చేస్తారు. రూ.460 కోట్ల వ్యయంతో నిర్మించనున్న ఈ ప్లాంట్ ద్వారా ఏటా 96 మిలియన్ల చిప్‌లను ఉత్పత్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. వీటితో పాటు, విద్యుత్ రంగాన్ని బలోపేతం చేసేందుకు ఉద్దేశించిన పలు ప్రాజెక్టులకు కూడా మోదీ శ్రీకారం చుట్టనున్నారు. రూ.5,550 కోట్లతో కర్నూలు-×ఎ పునరుత్పాదక ఇంధన జోన్ ట్రాన్స్‌మిషన్ సిస్టమ్‌కు శంకుస్థాపన చేస్తారు. అలాగే, కర్నూలు, అనంతపురం సోలార్-విండ్ ఎనర్జీ జోన్‌లకు సంబంధించిన రూ.3,550 కోట్లు, రూ.820 కోట్ల విలువైన విద్యుత్ ప్రసార ప్రాజెక్టులను ప్రారంభిస్తారు. **జాతీయ రహదారులకు శంకుస్థాపన** రాష్ట్రంలో రోడ్డు మార్గాల అనుసంధానతను మెరుగుపరిచేందుకు సుమారు రూ.1,880 కోట్ల విలువైన జాతీయ రహదారుల ప్రాజెక్టులకు కూడా ప్రధాని శంకుస్థాపన చేయనున్నారు. ఈ ప్రాజెక్టుల వల్ల విజయవాడలో ట్రాఫిక్ భారం తగ్గడంతో పాటు, విశాఖపట్నం-హైదరాబాద్ మధ్య ప్రయాణ సమయం కూడా గణనీయంగా ఆదా అవుతుందని అధికారులు తెలిపారు.

**మైసూరులో వివేక స్మారక ప్రారంభం**

ఆంధ్రప్రదేశ్ పర్యటన ముగించుకుని, ప్రధాని మోదీ మధ్యాహ్నం కర్ణాటకలోని మైసూరు చేరుకుంటారు. అక్కడ శ్రీ రామకృష్ణ ఆశ్రమంలో ఏర్పాటు చేసిన 'స్వామి వివేకానంద కల్చరల్ యూత్ సెంటర్ - వివేక స్మారక'ను ప్రారంభిస్తారు. 1892లో స్వామి వివేకానంద మైసూరును సందర్శించి, ఇక్కడి మహారాజా శ్రీ చామరాజేంద్ర వడియార్-ఀ అందించిన సహకారంతోనే చికాగో సర్వమత సమ్మేళనానికి వెళ్లారు. ఆ చారిత్రక ఘట్టానికి గుర్తుగా ఈ స్మారకాన్ని నిర్మించారు. 81,000 చదరపు అడుగుల విస్తీర్ణంలో రూపుదిద్దుకున్న ఈ కేంద్రంలో 4-డీ ఎక్స్‌పీరియన్స్ సెంటర్, యాంఫీ థియేటర్, గ్రంథాలయం, ధ్యాన మందిరం వంటి సదుపాయాలు ఉన్నాయి. యువతలో విలువ ఆధారిత విద్య, నాయకత్వ లక్షణాలు, వ్యక్తిత్వ వికాసాన్ని పెంపొందించడమే ఈ కేంద్రం ముఖ్య లక్ష్యం.

# మాజీ మంత్రి అప్పలరాజుకు బెయిల్ నిరాకరణ

అక్కడికక్కడే మృతి చెందాడు. ప్రమాదం జరిగిన వెంటనే అప్పలరాజు తన కుమారుడిని అక్కడి నుంచి కారులో తప్పించినట్లు ఆరోపణలు ఉన్నాయి. డ్రైవింగ్ లైసెన్స్ కూడా లేని కొడుకును రక్షించేందుకు, తన అనుచరుడైన సిద్ధార్థ్ అనే యువకుడితో తానే ప్రమాదం చేశానని పోలీసుల ముందు లొంగిపోయేలా నాటకం ఆడించారని పోలీసులు కేసు నమోదు చేశారు. ప్రమాదానికి ముందు సమీపంలోని పెట్రోల్ బంకులో ఆరవ్ వర్మ తన బైక్‌లో పెట్రోల్ నింపుతున్న దృశ్యాలు సీసీటీవీ ఫుటేజీలో రికార్డ్ కావడంతో అసలు విషయం వెలుగులోకి వచ్చింది. ఈ ఫుటేజీ ఆధారంగా పోలీసులు దర్యాప్తు చేశారు. పోలీసులను తప్పుదోవ పట్టించడం, సాక్ష్యాలను నాశనం చేయడం, బాధితుడి కుటుంబంపై ఒత్తిడి తేవడం వంటి అభియోగాలతో ఈ కేసులో అప్పలరాజును మూడో నిందితుడిగా (ూ3) చేర్చారు. జులై 22న ఆయన్ను అరెస్ట్ చేయగా, ప్రస్తుతం అంపోలు జిల్లా జైలులో రిమాండ్‌లో ఉన్నారు. తాజాగా బెయిల్ పిటిషన్ కూడా తిరస్కరణకు గురికావడంతో ఆయన జైల్లోనే కొనసాగనున్నారు.

# ఆస్ట్రేలియా మంత్రికి స్వాగతం పలికిన నారా లోకేశ్...

ఆంధ్రప్రదేశ్, ఆస్ట్రేలియా మధ్య ద్వైపాక్షిక సంబంధాలను బలోపేతం చేసే దిశగా కీలక అడుగు పడింది. ఆస్ట్రేలియా అంతర్జాతీయ విద్య, పౌరసత్వ వ్యవహారాల సహాయ మంత్రి జూలియన్ హిల్ శుక్రవారం ఆంధ్రప్రదేశ్‌లో పర్యటనకు విచ్చేశారు. గన్నవరం విమానాశ్రయానికి చేరుకున్న ఆయనకు రాష్ట్ర ప్రభుత్వం తరఫున ఘన స్వాగతం లభించింది. రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్, పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్ కలిసి జూలియన్ హిల్‌కు సంప్రదాయబద్ధంగా స్వాగతం పలికారు. ఈ పర్యటన వివరాలను మంత్రి లోకేశ్ తన ఎక్స్ ఖాతా ద్వారా వెల్లడించారు. ఆస్ట్రేలియా మంత్రితో జరగనున్న చర్చలు ఫలవంతం అవుతాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. అంతర్జాతీయ విద్య, నైపుణ్యాలు, ఆవిష్కరణలు, పెట్టుబడుల వంటి కీలక రంగాల్లో ఇరుపక్షాల మధ్య భాగస్వామ్యాన్ని మరింత పటిష్ఠం చేసుకోవడంపై ఈ పర్యటనలో ప్రధానంగా దృష్టి సారించనున్నట్లు లోకేశ్ తెలిపారు. ఈ పర్యటన ద్వారా ఏపీ, ఆస్ట్రేలియా మధ్య సహకారం కొత్త పుంతలు తొక్కుతుందని అధికారులు భావిస్తున్నారు.

# పెద్ది సుదర్శన్ రెడ్డి అంత్యక్రియల్లో హరీశ్ రావు కన్నీటిపర్యంతం

ఆయన భౌతికకాయాన్ని తొలుత హనుమకొండకు తీసుకువచ్చి అమరవీరుల స్థూపం వద్ద నివాళులర్పించారు. అనంతరం నర్సంపేట మీదుగా ఆయన స్వగ్రామమైన నల్లబెల్లికి తరలించి అంత్యక్రియలు నిర్వహించారు.తెలంగాణ ఉద్యమం ప్రారంభమైన 2001 నుంచి పెద్ది సుదర్శన్ రెడ్డి బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కు అత్యంత సన్నిహితుడిగా కొనసాగారు. ఆయన మృతిపై కేసీఆర్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఉద్యమ సహచరుడిని, ఆత్మీయుడిని కోల్పోవడం తీరని లోటని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

# హైడ్రా నుంచి రంగనాథ్‌ను వెంటనే బదిలీ చేయండి

హైడ్రా కమిషనర్ రంగనాథ్‌పై తెలంగాణ హైకోర్టు ఇటీవల తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేయడం తెలిసిందే. న్యాయస్థానం ఆదేశాలను ఉల్లంఘించినందుకు గాను, ఆయన్ను తక్షణమే ఆ పదవి నుంచి బదిలీ చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని ఆదేశించింది. తాజాగా, రంగనాథ్ స్థానంలో మరొక అధికారిని నియమించాలని నేడు ఉత్తర్వులు జారీ చేసింది. లోతుకుంట భూముల వ్యవహారంలో హైడ్రాకు, శాంత శ్రీరామ్ కన్‌స్ట్రక్షన్ కంపెనీకి మధ్య కొంతకాలంగా వివాదం నడుస్తోంది. ఈ కేసులో గతంలో హైకోర్టు ఇచ్చిన ఆదేశాలను రంగనాథ్ స్పష్టంగా ఉల్లంఘించారని న్యాయస్థానం తన తీర్పులో పేర్కొంది. వివాదాస్పద స్థలంలోకి యంత్రాలు, సిబ్బందితో ప్రవేశించడం పూర్తిగా చట్టవిరుద్ధమని తేల్చిచెప్పింది. ఇదే కేసులో రంగనాథ్ కోర్టు ధిక్కరణకు పాల్పడ్డారని గతంలోనే హైకోర్టు అభిప్రాయపడిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా న్యాయస్థానం పలు కీలక వ్యాఖ్యలు చేసింది. టాటా మోహన్ రావు కేసులో సుప్రీంకోర్టు వెలువరించిన తీర్పును ఉటంకిస్తూ, దేశంలో చట్టబద్ధమైన పాలన మాత్రమే కొనసాగాలని స్పష్టం చేసింది. వ్యక్తుల ఆధిపత్యం పెరగడం ప్రజాస్వామ్యానికి 'మరణశాసనం' వంటిదని హైకోర్టు ఘాటుగా హెచ్చరించింది.

# తెలంగాణలో పెట్టుబడులకు సీఎం రేవంత్ ఆహ్వానం

నుంచి విజయవంతంగా కొనసాగుతోందన్నారు. తెలంగాణ బిడ్డ పి.వి.నరసింహారావు ప్రధానమంత్రిగా ఉన్నప్పుడు తీసుకువచ్చిన సరళీకరణ, ప్రైవేటీకరణ, ప్రపంచీకరణ ఫలితాలను ఇప్పుడు మనం అనుభవిస్తున్నామని సీఎం అన్నారు. ప్రభుత్వాలు మారినా తెలంగాణలో పారిశ్రామిక విధానాలను మార్చడం లేదని సీఎం అన్నారు. 1994 నుంచి 2004 వరకు ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబునాయుడు అనేక పెట్టుబడులను ఆకర్షించారని, బిల్ గేట్స్ , బిల్ క్లింటన్ లాంటి దిగ్గజాలను హైదరాబాద్ కు తీసుకువచ్చారని సీఎం గుర్తు చేశారు. 2004 నుంచి 2014 వరకు కాంగ్రెస్ పాలనలో అంతర్జాతయ ఎయిర్ పోర్టు, అవుటర్ రింగ్ రోడ్డు, ఫార్మా, ఐటీ కంపెనీలు హైదరాబాద్‌కు వచ్చాయన్నారు. 2014 నుంచి 2023 వరకు బీఆర్ఎస్ పాలనలో వాళ్లు కొన్ని పాలసీలు తీసుకువచ్చారని, వాటిని కొనసాగిస్తూనే తాము సరికొత్త పాలసీలు తీసుకువచ్చామని సీఎం తెలిపారు. రాష్ట్రంలో పాలసీ పెరాలసిస్ లేదని, నాయకులు ఎవరైనా, పార్టీ ఏదైనా మంచి పాలసీ తీసుకువస్తే అది కొనసాగుతోందన్నారు. తాము తీసుకువచ్చిన పారిశ్రామిక విధానాలతో పెట్టుబడులను ఆకర్షిస్తున్నామని, మంచి ప్రతిపాదనలతో వచ్చిన వారికి ప్రోత్సాహకాలు ఇస్తున్నామని సీఎం తెలిపారు. ఫార్చ్యున్ 500 కంపెనీలు భారత్ ఫ్యూచర్ సిటీలో పెట్టుబడులు పెట్టాలనేది తమ ఆకాంక్ష అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. భారత్ ఫ్యూచర్ సిటీలో గత డిసెంబర్ లో గ్లోబల్ సమ్మిట్ ఏర్పాటు చేశామని, సమ్మిట్లో 175 దేశాల ప్రతినిధులు పాల్గొన్నారని సీఎం వివరించారు. తెలంగాణ రైజింగ్ -2047 పాలసీని గ్లోబల్ సమ్మిట్ లో ప్రకటించామని సీఎం తెలిపారు. ప్రస్తుతం దేశ జీడీపీలో తెలంగాణ వాటా అయిదు శాతంగా ఉందని, అది10 శాతంగా ఉండాలన్నదే తన లక్ష్యమని సీఎం వెల్లడించారు. కాలుష్యంతో ఢిల్లీ, వర్షాలతో ముంబయి, ట్రాఫిక్ కష్టాలతో బెంగళూరు, ప్రకృతి వైపరీత్యాలతో చెన్నై సతమవుతున్నాయని, ఈ నేపథ్యంలో భవిష్యత్‌ను దృష్టిలో పెట్టుకొని తెలంగాణను క్యూర్, ప్యూర్, రేర్‌గా విభజించామని సీఎం తెలిపారు. 160 కి.మీ. పొడవైన ఔటర్ రింగు రోడ్డు లోపల ప్రాంతాన్ని క్యూర్‌గా గుర్తించామని, ఇక్కడ సర్వీస్ సెక్టార్‌కు పెద్ద పీట వేస్తున్నామని సీఎం తెలిపారు. ఔటర్ రింగు రోడ్డు నుంచి రీజినల్ రింగు రోడ్డు వరకు ప్రాంతాన్ని ప్యూర్‌గా గుర్తించామని, అక్కడ మాన్యుఫ్యాక్చర్ రంగానికి ప్రాధాన్యమిస్తున్నామని సీఎం తెలిపారు. రీజినల్ రింగు రోడ్డు వెలుపల వ్యవసాయ రంగానికి, అగ్రి పరిశ్రమలకు ప్రాధాన్యం ఇవ్వనున్నట్లు సీఎం వివరించారు. ప్యూర్, రేర్ ప్రాంతంలో పరిశ్రమల ఏర్పాటుకు అవసరమైన భూములు ఇవ్వడంతో పాటు ఇతర వసతులు కల్పిస్తామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. భారత్ ఫ్యూచర్ సిటీ నుంచి మచిలీ పట్నం పోర్టు వరకు 12 లేన్ల రహదారి నిర్మించనున్నామని, విభాగాల వారీగా క్లస్టర్లు ఏర్పాటు చేస్తామని సీఎం వివరించారు. వరంగల్, ఆదిలాబాద్ లో ఎయిర్ పోర్టుల నిర్మాణాలకు కేంద్రం నుంచి అనుమతి తెలిపిందని, 7 బుల్లెట్ ట్రైన్ల ను కేంద్రం ప్రకటిస్తే 3 తెలంగాణకు వచ్చాయన్నారు. పొరుగు రాష్ట్రాలతో పోటీ పడదల్చుకోలేదని, ప్రపంచంలోని ఇతర దేశాలతో పోటీ పడేలా తెలంగాణను నిలపడమే తన లక్ష్యమని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. 2037 నాటికి వన్ ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తెలంగాణను తీర్చిదిద్దుతామని సీఎం తెలిపారు. తెలంగాణ సంస్కృతి తమకు పెద్ద ఆస్తి అని, హైదరాబాద్‌లో అన్ని రాష్ట్రాల ప్రజలున్నారని సీఎం తెలిపారు. ఇక్కడ పెట్టుబడులు పెట్టిన దానికి రెట్టింపు ఆదాయం వస్తుందని సీఎం అన్నారు. పారిశ్రామికవేత్తలు తమకు ఏం కావాలో చెబితే ఆ వసతులు కల్పిస్తామన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నిత్యం అందుబాటులో ఉంటారని, పరిశ్రమల శాఖ మంత్రి ప్రతి రెండు నెలలకోసారి, తాను ప్రతి మూడు నెలలకు ఒకసారి అందుబాటులో ఉండి సమస్యలను పరిష్కరిస్తామని సీఎం తెలిపారు. తెలంగాణను మీ సొంత ప్రాంతంగా భావించాలని సీఐఐ ప్రతినిధులకు సీఎం సూచించారు. ఏఐ సునామీతో వైట్ కాలర్ జాబ్‌లు పోతున్నాయని, దాంతో తాము నైపుణ్యాభివృద్ధిపై దృష్టి కేంద్రీకరించినట్లు సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. పబ్లిక్,ప్రైవేట్ భాగస్వామ్యంతో యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ నెలకొల్పామని, దానికి ఛైర్మన్ గా ఆనంద్ మహీంద్రా, డైరెక్టర్లుగా కార్పొరేట్ కంపెనీల దిగ్గజాలు ఉన్నారని సీఎం తెలిపారు. దేశంలోనే తమది బెస్ట్ స్కిల్ యూనివర్సిటీ అని సీఎం అన్నారు. రాష్ట్రంలోని ఐటీఐలను ఏటీసీలుగా మార్చుతున్నామని, అందులో శిక్షణ పొందిన వారికి 100 శాతం ఉద్యోగాలు వచ్చాయని సీఎం తెలిపారు. మార్కెట్‌లో డిమాండ్ ఉన్న కోర్సులనే బోధిస్తున్నామన్నారు. ఇక్కడి జీసీసీ ల్లో 200 కంపెనీలు పెట్టుబడులు పెట్టడానికి ముందుకు వచ్చాయని, అమెజాన్ డేటా సెంటర్ల పైన రూ.లక్ష కోట్ల పెట్టుబడి పెడుతోందని, అదాన్ రూ.35 వేల కోట్లు డేటా సెంటర్ పైన పెట్టుబడి పెడుతోందని సీఎం తెలిపారు. సమావేశంలో ముఖ్యమంత్రి సలహాదారు రామకృష్ణారావు, పరిశ్రమల శాఖ స్పెషల్ సెక్రటరీ కృష్ణ ఆదిత్య, సీఐఐ నార్తరన్ రీజియన్ వైస్ ఛైర్మన్ శారదా సూరి మార్వా, ప్రతినిధులు కృష్ణ బోధనపు, గౌరవ్ మహేశ్వరి, వనిత దాట్ల, ఉత్తమ్ కుమార్ రెడ్డి, వినోద్ కె బాప్న తదితరులు పాల్గొన్నారు.

# జెన్ జీ, ఇంజనీరింగ్ విద్యార్థులను అవమానిస్తారా?:

ఇటీవల ఉపాధ్యాయులతో నిర్వహించిన సమావేశంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



విద్యార్థులపై చేసిన వ్యాఖ్యలను కేంద్రమంత్రి జి.కిషన్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. ఇంజనీరింగ్ విద్యార్థులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అవమానించారని మండిపడ్డారు. ఇది సరైన పద్ధతి కాదని... యువతను 'క్రిమినల్ వేస్ట్' అని సంబోధించడం అత్యంత బాధాకరమని అన్నారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లించాలని విద్యార్థులు డిమాండ్ చేస్తున్నారనే అక్కసుతోనే రేవంత్ రెడ్డి ఇలాంటి వ్యాఖ్యలకు దిగారని ఆయన ఆరోపించారు. దేశ నిర్మాణంలో ఇంజనీర్లు అత్యంత కీలక పాత్ర పోషిస్తున్నారని కిషన్ రెడ్డి చెప్పారు. విద్యార్థులను క్రిమినల్స్‌తో పోల్చడం సిగ్గుచేటని మండిపడ్డారు. జెన్ జీ ఆకాంక్షలకు, భావాలకు వ్యతిరేకంగా పాలకులు వెళ్లడం సరికాదని హితవు పలికారు. రేవంత్ రెడ్డి విద్యార్థులపై నిందలు వేయడం మాని, రాష్ట్రంలో విద్యా వ్యవస్థను బలోపేతం చేసేందుకు అవసరమైన విద్యా సంస్కరణలపై దృష్టి పెట్టాలని సూచించారు.

# సిక్కోలుకు 'భోగాపురం' ప్రగతి

వరకు ప్రతిపాదించిన ఆరులేన్ల హైవే నిర్మాణంతో కనెక్టివిటీ అమాంతం పెరగనుంది. ఒకపక్క మూలపేట పోర్టు ద్వారా జల రవాణా, మరోపక్క భోగాపురం ద్వారా వాయు రవాణా... సౌకర్యాలు ఒకేసారి అందుబాటులోకి వస్తుండటంతో జిల్లా అతిపెద్ద లాజిస్టిక్ హబ్‌గా మారే అవకాశం ఉంది. భోగాపురం విమానాశ్రయం.. రణస్థలం నుంచి కూతవేటు దూరంలోనే ఉంటుంది. విశాఖపట్నం ఎయిర్ పోర్టుకు వెళ్లాలంటే జిల్లా వాసులు గంటల తరబడి ప్రయాణించాల్సి వచ్చేది. ఇప్పుడు ఆ ట్రాఫిక్ కష్టాలు తప్పుతాయి. రణస్థలం, పైడిభీమవరం పారిశ్రామిక వాడలకు ఇది అత్యంత సమీపంలో ఉండటం వల్ల జిల్లాకు పారిశ్రామికంగా పెద్ద బూస్ట్ రానుంది. జీడి పరిశ్రమకు గ్లోబల్ మార్కెట్... దశాబ్దాలుగా మన పలాస జీడి.. రోడ్డు, రైలు మార్గాల ద్వారానే ఇతర రాష్ట్రాలకు ఎగుమతి అవుతోంది. ఇప్పుడు భోగాపురంలో సుమారు 25,000 మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల భారీ ఎయిర్ కార్గో సదుపాయం అందుబాటులోకి వస్తుండటంతో... పలాస జీడికి అంతర్జాతీయ మార్కెట్ గేట్లు తెరుచుకున్నట్లే. తాజా ప్యాకింగ్‌తో కొన్ని గంటల్లోనే గల్ఫ్, యూరప్, అమెరికా దేశాలకు నేరుగా ఎగుమతి చేసే అవకాశం ఏర్పడుతుంది. దీంతో స్థానిక రైతులు, ప్రాసెసింగ్ వ్యాపారుల ఆదాయం రెట్టింపు అవ్వడమే కాకుండా.. ఈ అనుబంధ రంగాల్లో వేలాదిమందికి ఉపాధి దొరుకుతుంది. జీడితోపాటు ఉద్దానం కొబ్బరి, తీరప్రాంత మత్స్య సంపద, ఆక్వా ఉత్పత్తుల ఎగుమతులకు ఈ ఎయిర్‌కార్గో ఎంతో ఉపయోగపడనుంది.

**మారనున్న యువత తలరాత...**

ఎయిర్ పోర్టు కార్యకలాపాలు పూర్తిస్థాయిలో ప్రారంభం కాగానే.. ఏవియేషన్, కార్గో, లాజిస్టిక్స్, హాస్పిటాలిటీ తదితర రంగాల్లో వేలాది ఉద్యోగాలు అందుబాటులోకి వస్తాయి. విమానాశ్రయం శ్రీకాకుళం వాసులకు అందుబాటులో ఉండటంతో మన యువతకు ప్రత్యక్షంగా ఎన్నో అవకాశాలు దక్కుతాయి. పరోక్షంగా.. క్యాబ్ సర్వీసులు, ట్రావెల్ ఏజెన్సీలు, హోటళ్లు, టూరిజం గైడ్లు, చిన్న తరహా వ్యాపారాల ద్వారా జిల్లాలోని ఎన్నో వేల కుటుంబాలకు స్థానికంగానే జీవనోపాధి లభిస్తుంది.

పర్యాటకానికి కొత్త ఊపు...

భోగాపురం విమానాశ్రయం జిల్లా పర్యాటక రంగానికి జవసత్వాలు అందించనుంది. అరసవల్లి, శ్రీకూర్మం, శ్రీముఖలింగం తదితర ప్రసిద్ధ ఆలయాలతోపాటు శాలిహుండం బౌద్ధ స్థూపాలు, కళింగపట్నం, బారువ బీచ్‌ల అందాలను వీక్షించేందుకు దేశ, విదేశీ పర్యాటకులు సులభంగా చేరుకునే వెసులుబాటు కలుగుతుంది. జిల్లాలోని పర్యాటక ప్రాంతాలకు ఇది ఎంతగానో మేలు చేస్తుందని ప్రభుత్వం అంచనా వేస్తోంది. అలాగే, విదేశాల్లో స్థిరపడిన సిక్కోలు ప్రవాస భారతీయులు స్వగ్రామాలకు రాకపోకలు సాగించేందుకు విశాఖ కంటే భోగాపురం చాలా దగ్గరవుతోంది.

భవిష్యత్ ప్రయోజనాలు ఇవే... భోగాపురం-మూలపేట కారిడార్ చుట్టుపక్కల భూముల విలువ అమాంతం పెరిగి రియల్ ఎస్టేట్ రంగం



ఊపందుకోనుంది.

రవాణా సదుపాయాలు మెరుగుపడటంతో ఐటీ, ఫార్మా, ఆగ్రో బేస్డ్ ఇండస్ట్రీలు శ్రీకాకుళం వైపు క్యూ కడతాయి. టెక్కలి, పలాస, రణస్థలం ప్రాంతాలు సరికొత్త ఇండస్ట్రియల్ క్లస్టర్లుగా మారతాయి.

అంతర్జాతీయ కనెక్టివిటీ కారణంగా మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రులు, ప్రముఖ విద్యాసంస్థలు జిల్లాలో పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి చూపుతాయి. భవిష్యత్‌లో వలసలను నివారించి, ఇతర ప్రాంతాల వారిని ఆకర్షించే అభివృద్ధి కేంద్రంగా సిక్కోలు మారడానికి ఈ ప్రాజెక్టు నాంది పలకనుందని పలువురు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

ఎయిర్‌పోర్టు నుంచి 'మూలపేట'కు మార్గం : మంత్రి అచ్చెన్నాయుడుటెక్కలి, జూలై 31(ఆంధ్రజ్యోతి): భోగాపురం ఎయిర్‌పోర్టు నుంచి సంతబొమ్మాళి మండలం మూలపేటలో గ్రీన్‌ఫీల్డ్ పోర్టు వరకు త్వరలో ఆరులేన్ల రహదారి ఏర్పాటు చేస్తామని మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. శుక్రవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా టీడీపీ నేతలు, కార్యకర్తలతో మాట్లాడారు. 'ఆరులేన్ల రహదారి నిర్మిస్తే.. పరిశ్రమలు నెలకొల్పేందుకు ఎంతో అనువుగా ఉంటుంది. పలువురు పారిశ్రామికవేత్తలు ఈ ప్రాంతంలో పరిశ్రమలు నెలకొల్పేందుకు ఉత్సాహం చూపుతున్నారు. 2029 నాటికి టెక్కలి నియోజకవర్గ రూపురేఖలు మారుస్తా. వైసీపీ పాలనలో గొడ్డలిపార్టీ తీరుతో రాష్ట్రం తీవ్రంగా నష్టపోయింది. ప్రస్తుత కూటమి పాలనలో చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ఇంటింటికీ వివరించాలి. పార్టీ కోసం కష్టపడాలి' అని మంత్రి అచ్చెన్న సూచించారు. చలో భోగాపురం భోగాపురం ఎయిర్‌పోర్టు ప్రారంభోత్సవానికి ప్రధాని మోదీ శనివారం రానున్నారు. ఈ నేపథ్యంలో కూటమి ప్రభుత్వ కార్యకర్తలు, నాయకులు, ప్రజలు పండగ వాతావరణంలో ఉత్సాహంగా భోగాపురం బయలుదేరాల'ని మంత్రి అచ్చెన్నాయుడు పిలుపునిచ్చారు. మోదీ సభకు వచ్చిన వారికి అవసరమైన బస్సుల సౌకర్యం, అల్పాహారం, మధ్యాహ్న భోజనం, మజ్జిగ, వాటర్ బాటిల్స్ వంటివి సిద్ధం చేశామని తెలిపారు. భోగాపురంలో ఎయిర్‌పోర్టు ప్రారంభాన్ని పురస్కరించుకొని గ్రామాల్లో ర్యాలీలు చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.

## పాణ్యం నియోజకవర్గ ప్రజా సమస్యల పరిష్కారానికి
## తక్షణ చర్యలు: ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో  పాణ్యం నియోజకవర్గ ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించడమే తమ ముఖ్య ధ్యేయమని పాణ్యం శాసనసభ్యురాలు, తెలుగుదేశం పార్టీ



నంద్యాల జిల్లా అధ్యక్షురాలు శ్రీమతి గౌరు చరిత రెడ్డి స్పష్టం చేశారు. శుక్రవారం మాధవినగర్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో 'గ్రీవెన్స్ డే' (ప్రజా సమస్యల పరిష్కార వేదిక) కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని పలు మండలాల నుంచి, గ్రామాల నుంచి భారీ సంఖ్యలో తరలివచ్చిన ప్రజల నుంచి ఆమె అర్జీలను నేరుగా స్వీకరించారు. తాగునీరు, రహదారులు, విద్యుత్, పింఛన్లు, రెవెన్యూ తదితర సమస్యలపై ప్రజలు వినతిపత్రాలను అందజేశారు. బాధితుల అర్జీలను పరిశీలించిన ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి, సంబంధిత శాఖల అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పట్ల నిర్లక్ష్యం వహించకుండా, తక్షణమే పరిష్కార మార్గాలు చూపాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. వైసిపి హయాంలో నిర్లక్ష్యానికి గురైన పాణ్యం నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి బాటలో నడిపిస్తామని హామీ ఇచ్చారు. నియోజకవర్గ ప్రజలకు ఏ కష్టం వచ్చినా అండగా ఉంటానని, అధికారులు కూడా ప్రజల సమస్యల పట్ల సానుకూలంగా స్పందించి వేగంగా పరిష్కరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు, వివిధ శాఖల అధికారులు మరియు నియోజకవర్గ ప్రజలు పాల్గొన్నారు.

## పదవీ విరమణ పొందిన ఎస్సై సయ్యద్ సాదిక్ రహిమాన్
## ను సన్మానించిన, కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్.

పల్లెవెలుగు కర్నూలు క్రైమ్. సుధీర్ఘకాలం పోలీసుశాఖలో పని చేసి పోలీసు అధికారులు



పదవి వీరమణ పొందడం అభినంద నీయమని కర్నూలు ఎస్పీ తెలి పారు. కర్నూలు మూడవ పట్టణ పీఎస్ లో విధులు నిర్వహిస్తున్న ఎస్సై సయ్యద్ సాదిక్ రహిమా న్ శుక్రవారం పదవి వీరమణ పొందారు. ఈ సంధర్భంగా జిల్లా పోలీసు కార్యాలయంలో సయ్యు ద్ సాదిక్ రహిమాన్ ను శాలువ, పూలమాలతో జిల్లా ఎస్పీ వారు సత్కరించి, జ్ఞాపికను అందజే శారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ కుటుంబాలతో సంతోషంగా గడపాలని, పదవి వీరమణ పొందిన తర్వాత ఏమైనా సమస్యలుంటే నేరుగా జిల్లా ఎస్పీ ని సంప్రదించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ హుస్సే న్ పీరా, స్పెషల్ బ్రాంచ్ సిఐ మధుసూదన్ రావు, ఆర్ ఐ నారాయణ, జిల్లా పోలీసు అధికారుల సంఘం అధ్యక్షులు నాగరాజు, పదవీ విరమణ పొందిన ఎస్సై సయ్యద్ సాదిక్ రహిమాన్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## నంద్యాల మండలం చాపిరేవుల గ్రామంలో
## జరిగిన "ఇంటింటికి తెలుగుదేశం" కార్యక్రమంలో
## పాల్గొన్న మంత్రి ఎన్ఎండి ఫరూక్.

పల్లె వెలుగు నంద్యాల రూరల్. నంద్యాల మండలం చాపిరేవుల గ్రామంలో నిర్వహించిన



"ఇంటింటికి తెలుగుదేశం" కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా  ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ పాల్గొని ఇంటింటికి వెళ్లి కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుని, వాటి పరిష్కారానికి ప్రభుత్వం తరఫున కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం ప్రతి కుటుంబానికి సంక్షేమం, ప్రతి ప్రాంతానికి అభివృద్ధి అనే లక్ష్యంతో ముందుకు సాగుతోందని అన్నారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలపై ప్రజలకు పూర్తి అవగాహన కల్పించడానికే ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని, వాటిని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి త్వరితగతిన పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామని అన్నారు . రాబోయే రోజుల్లో నంద్యాల నియోజకవర్గ అభివృద్ధికి మరిన్ని నిధులు  తీసుకొనివచ్చి అభివృద్ధి చేస్తామని తెలిపారు. ప్రజల ఆశీస్సులు, కార్యకర్తల కష్టమే తెలుగుదేశం పార్టీకి బలమని పేర్కొంటూ, ప్రతి కార్యకర్త ప్రజలతో నిరంతరం మమేకమై ప్రభుత్వ విజయాలను ప్రతి ఇంటికి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నంద్యాల మార్కెట్ యార్డ్ చైర్మన్ గుంటుపల్లి హరిబాబు , నంద్యాల మండల టిడిపి కన్వీనర్ మునగాల విశ్వనాథరెడ్డి, చాపిరేవుల టిడిపి నాయకులు భూపాల్ రెడ్డి, వెంకట సుబ్బారెడ్డి, బిజ్జం శేఖర్ రెడ్డి, పుల్లారెడ్డి, శేఖర్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, సంజీవ తదితరులు పాల్గొన్నారు.

# కోడలిపై క్రూరత్వం... జోగి కుటుంబానిది పైశాచికత్వం!

**● వైసీపీ నేతల అక్రమాలు, గృహహింసకు తాడేపల్లి ప్యాలెసే కేంద్రం ● సొంత ఇంట్లోని ఆడపిల్లకు న్యాయం చేయలేనివారు ప్రజా సంక్షేమం గురించి మాట్లాడతారా? ● ఆడబిడ్డల రక్షణకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది: కమ్మరి పార్వతమ్మ**

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో  "వైసీపీ నాయకులు సమాజంలో చేసే ప్రతి అక్రమం నుంచి ఇంట్లో చేసే గృహహింస వరకు అంతా తాడేపల్లి ప్యాలెస్ ఆశీస్సులతోనే జరుగుతోంది. మహిళలపై జరుగుతున్న అన్యాయాలకు, వేధింపులకు చరమగీతం పాడుతూ కూటమి ప్రభుత్వం బాధితులకు అండగా నిలుస్తుంది" అని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంక్షేమ, అభివృద్ధి కార్పొరేషన్ చైర్పర్సన్, నంద్యాల పార్లమెంట్ మహిళా అధ్యక్షురాలు కమ్మరి పార్వతమ్మ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.

### యథా రాజా... తథా ప్రజా!

'యథా రాజా తథా ప్రజా' అన్న చందాన సొంత తల్లికి, చెల్లికి కనీస గౌరవం ఇవ్వని వైఎస్ జగన్ మోహన్ రెడ్డి బాటలోనే ఆ పార్టీ నేతలు నడుస్తున్నారని విమర్శించారు. మహిళలను గౌరవించడం అనేది అసలు వైసీపీ డీఎన్ఏ లోనే లేదని, నేరస్థులకు, మహిళలను వేధించే క్రిమినల్స్‌కే ఆ పార్టీలో పీఠాలు వేస్తున్నారని మండిపడ్డారు. బయట మైకుల ముందుకు వచ్చి 'అక్కా చెల్లెమ్మల రక్షణ' అంటూ సుద్దులు చెప్పే



నేతలు, తమ సొంత ఇంట్లోని కోడళ్లను ఏ విధంగా చిత్రహింసలకు గురిచేస్తున్నారో మాజీ మంత్రి జోగి రమేష్ ఇంట్లో జరిగిన 'జోగి మేఘన' ఘటనే ప్రత్యక్ష నిదర్శనమని పేర్కొన్నారు.

### జగన్ రెడ్డికి 'సొంత చెల్లెలు, తల్లి' గుర్తులేరా?

రాజకీయ లబ్ధి కోసం సొంత చెల్లెలు వైఎస్ షర్మిల, కన్నతల్లి విజయమ్మలపై సోషల్ మీడియా సైకో మూకలతో జుగుప్సాకరమైన పోస్టులు పెట్టించిన నీచ చరిత్ర జగన్‌ది అని దుయ్యబట్టారు. బాబాయి హత్యపై పోరాడుతున్న వివేకా కుమార్తె సునీతను కూడా సైబర్ ట్రోలింగ్‌తో వేధించారని గుర్తుచేశారు. ఒక ఆడబిడ్డ కన్నీళ్లతో పోలీసులను ఆశ్రయిస్తే, జగన్ రెడ్డి కనీసం స్పందించకపోవడం మహిళల పట్ల ఆయనకున్న నిర్లక్ష్యానికి నిదర్శనమని అన్నారు.

### డ్రామాలు బట్టబయలు... మహిళా నేతల నోళ్లు ఎందుకు పెగలవు?

కోడలి వేధింపుల కేసును, మద్యం అక్రమాలను కప్పిపుచ్చుకోవడానికి జోగి రమేష్ తన ఇంటిపైనే బాంబు దాడి జరిగిందంటూ ఫేక్ డ్రామాలు ఆడారని కమ్మరి పార్వతమ్మ ఆరోపించారు. విజయవాడ కనకదుర్గమ్మ సాక్షిగా చేతిలో కర్పూరం వెలిగించి అబద్ధాలాడిన జోగి రమేష్ పాపాలను ఆ అమ్మవారే బయటపెట్టిందని ఎద్దేవా చేశారు. నిత్యం ఛానళ్లలో హడావుడి చేసే ఆర్‌కే రోజా, శ్యామల వంటి మహిళా నేతలు ఇప్పుడు ఈ ఆడబిడ్డ నరకయాతనపై ఎందుకు నోరు విప్పడం లేదని ప్రశ్నించారు.

### 11 సీట్లకు తగ్గినా బుద్ధి మారలేదు!

గతంలో చంద్రబాబు  ఇంటిపై దాడి చేసి, పవన్ కళ్యాణ్ ను, ఆయన భార్యను బూతులు తిట్టి సంపాదించిన మంత్రి పదవితో జోగి రమేష్ దొరికిన కాడికి దోచుకున్నారని మండిపడ్డారు. ఐదేళ్ల అరాచక పాలనను చూసే ప్రజలు వైసీపీని 11 సీట్లకే పరిమితం చేశారని, ఇప్పటికీ తీరు మార్చుకోకపోతే రాబోయే రోజుల్లో ఆ పార్టీ సున్నాకి పడిపోవడం ఖాయమని హెచ్చరించారు. బాధితురాలైన ఆడబిడ్డకు కూటమి ప్రభుత్వం పూర్తిస్థాయిలో న్యాయం చేస్తుందని ఈ సందర్భంగా కమ్మరి పార్వతమ్మ స్పష్టం చేశారు.

# జర్నలిస్టుల భద్రతకు ప్రత్యేక రక్షణ చట్టం తీసుకురావాలి,

### ఏపీడబ్ల్యూజేఎఫ్ డిమాండ్,,






ఎమ్మిగనూరు  పల్లె వెలుగు జులై 31  జర్నలిస్టుల భద్రత, సంక్షేమం కోసం ప్రత్యేక రక్షణ చట్టం తీసుకురావాలని ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (ఏపీడబ్ల్యూజేఎఫ్) ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. జర్నలిస్టుల డిమాండ్స్ డే సందర్భంగా శు క్రవారం ఎమ్మిగనూరు తహశీల్దార్ కార్యాలయంలో ఏపీడబ్ల్యూజేఎఫ్ నాయకులు తహశీల్దార్ కార్యాలయం లో అధికారికి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఏపీడబాల్యూ జే ఎఫ్ యూనియన్ గౌరవ అధ్యక్షులు గిబ్సన్, తాలూకా అధ్యక్షులు ఎస్ కే షబ్బీర్ మాట్లాడుతూ, రాష్ట్రంలో జర్నలిస్టులపై జరుగుతున్న దాడులను ప్రభుత్వం తీవ్రంగా పరిగణించి, దాడులకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకునేలా ప్రత్యేక రక్షణ చట్టాన్ని అమలు చేయాలని కోరారు. అలాగే అర్హులైన ప్రతి జర్నలిస్టుకు ఇళ్ల స్థలాలు, పక్కా గృహాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టులకు ఉచిత వైద్య సేవలు అందించడంతో పాటు ఏసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాలని,వృద్ధాప్య జర్నలిస్టులకు పెన్షన్లు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. జర్నలిస్టులపై ఎక్కడైనా దాడులు జరిగిన వెంటనే స్పందించేందుకు ప్రత్యేక పోలీసు బృందాలను ఏర్పాటు చేసి, బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. మార్చి నెలలో జరిగిన ఏపీడబ్ల్యూజేఎఫ్ మహాసభలో ప్రభుత్వం, సమాచార శాఖ మంత్రి ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వం సానుకూలంగా పరిశీలించి, పెండింగ్‌లో ఉన్న అన్ని డిమాండ్లను తక్షణమే పరిష్కరించాలని నాయకులు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీడబ్ల్యూజేఎఫ్ గౌరవ అధ్యక్షులు,గిబ్సన్,దేవేంద్ర మూర్తి,తాలూకా
అధ్యక్షులు ఎస్ కే.షబ్బీర్ ఉపాధ్యక్షులు ఎరుకల వెంకటేష్,సెక్రటరీ నాగరాజునాయుడు శంకర్,ఖలీల్,రాజు విజయ,సోహెల్,సునీల్, రహీమాన్,మోష,సురేంద్ర లక్ష్మన్న,తదితర జర్నలిస్టులు పాల్గొన్నారు.

# నేర నియంత్రణే లక్ష్యం: కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్

**-- డ్రంక్ అండ్ డ్రైవ్, మహిళల భద్రతపై ప్రత్యేక దృష్టి**
**-- నెలవారీ నేర సమీక్షా సమావేశంలో పోలీసు అధికారులకు ఆదేశాలు**





పల్లె వెలుగు కర్నూలు బ్యూరో  జిల్లాలో నేర నియంత్రణే ప్రధాన లక్ష్యంగా పోలీసులు సమర్థవంతంగా పనిచేయాలని కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్, ఐపీఎస్ ఆదేశించారు. శు క్రవారం జిల్లా పోలీసు కార్యాలయంలోని వ్యాస్ ఆడిటోరియంలో డీఎస్పీలు, సీఐలు, ఎస్సైలతో ఆయన నెలవారీ నేర సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, పోలీస్ స్టేషన్ల వారీగా పెండింగ్‌లో ఉన్న చీటింగ్, వైట్ కాలర్ నేరాల జాబితాను సిద్ధం చేసుకుని దర్యాప్తును వేగవంతం చేయాలని సూచించారు. మిస్సింగ్ కేసులు, ప్రాపర్టీ నేరాల దర్యాప్తును పకడ్బందీగా చేపట్టాలన్నారు.

రోడ్డు ప్రమాదాలు, డ్రంక్ అండ్ డ్రైవ్‌పై ఉక్కుపాదం:

జిల్లా వ్యాప్తంగా కార్డన్ సెర్చ్‌లతో పాటు డ్రంక్ అండ్ డ్రైవ్, ఓపెన్ డ్రింకింగ్‌లపై ప్రత్యేక డ్రైవ్‌లు నిర్వహించాలని స్పష్టం చేశారు. రోడ్డు ప్రమాదాల నివారణకు స్పీడ్ బ్రేకర్లు, లైటింగ్, బ్యారికేడ్లు ఏర్పాటు చేయడంతో పాటు "స్టాప్--ఫేస్ వాష్ అండ్ గో" కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని ఆదేశించారు. సైబర్ నేరాలు, సైబర్ రికవరీలపై ప్రత్యేక దృష్టి: సైబర్ నేరాల బాధితులకు త్వరితగతిన న్యాయం చేయడమే లక్ష్యంగా పనిచేయాలని ఎస్పీ అధికారులకు తెలిపారు. 1930 హెల్ప్‌లైన్, ఆన్‌లైన్ ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలన్నారు. మ్యూల్ అకౌంట్లు, ఓటీపీ ఫ్రాడ్స్, డిజిటల్ నేరాలపై ఎఫ్ఐఆర్‌లు నమోదు చేయాలన్నారు. ప్రత్యేకించి బ్యాంకుల్లో ?50,000 కంటే ఎక్కువ ఫ్రీజ్ అయిన నగదు ఉన్న ఫిర్యాదులపై తప్పనిసరిగా ఎఫ్ఐఆర్ నమోదు చేసి, బ్యాంకర్లతో సమన్వయం చేసుకుంటూ బాధితులకు సొమ్ము తిరిగి అందేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.

మహిళల భద్రతకు ప్రాధాన్యం: మహిళలపై జరిగే నేరాలపై తక్షణమే స్పందించి కేసులు నమోదు చేయాలని, నిందితులను వెంటనే అరెస్టు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) ద్వారా వచ్చే వినతులను నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని ఆదేశించారు. అలాగే సిసియస్ పోలీసులు ప్రత్యేక బృందాలుగా ఏర్పడి ప్రాపర్టీ నేరాలను ఛేదించాలని సూచించారు.

ఈ సమావేశంలో అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) హుస్సేన్ పీరా, లీగల్ అడ్వైజర్ మల్లికార్జున రావు, డీఎస్పీలు వెంకట్రామయ్య, రాఘవేంద్ర, దుర్గప్రసాద్, పలువురు సీఐలు, ఎస్సైలు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కార కార్యక్రమంలో,,,

**ఎమ్మెల్యే డాక్టర్ బీవీ. జయ నాగేశ్వర్ రెడ్డి ,**





ఎమ్మిగనూరు పల్లె వెలుగు జులై 31 ఒక్క నెల ఒక నియోజకవర్గం నాలుగు పర్యటనలు–కార్యక్రమంలో భాగంగా ఎమ్మిగనూరు నియోజకవర్గం తొలి పర్యటన సందర్భంగా గోనెగండ్ల మండల కేంద్రంలోని బాషా ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (గ్రా+=వా) కార్యక్రమంలో కర్నూలు జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి , జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్, ఐ.ఏ.ఎస్. తో కలిసి ఎమ్మెల్యే డాక్టర్ బీ.వీ. జయ నాగేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.

18 ఏళ్ల భూ సమస్యకు పరిష్కారం. రైతుకు ఆన్‌లైన్ అడంగల్ అందజేత

బైలుప్పల గ్రామం, సర్వే నంబర్ 403లోని 2.70 ఎకరాల వారసత్వ భూమి గత 18 సంవత్సరాలుగా పొరపాటున ఇనాం భూమిగా నమోదై ఉండటంతో జాంబయ్య ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దీనిపై స్పందించి జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్, రెవెన్యూ అధికారులు రికార్డులను సరిచేసి సమస్యను పరిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయ నాగేశ్వర్ రెడ్డి చేతుల మీదుగా రైతు జాంబయ్యకు ఆన్‌లైన్ అడంగల్ అందజేశారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి, జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా దాసరి జాంబయ్య మాట్లాడుతూ 18 సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న తన భూ సమస్యను పరిష్కరించిన రాష్ట్ర ప్రభుత్వానికి, జిల్లా కలెక్టర్ కి, ఎమ్మెల్యే కి, జాయింట్ కలెక్టర్, రెవెన్యూ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి భూమి సంబంధిత సమస్యలు, రెవెన్యూ అంశాలు, తాగునీటి సౌకర్యం, రహదారులు, విద్యుత్, పెన్షన్లు, సంక్షేమ పథకాలు, గృహాలు, వ్యవసాయం మరియు ఇతర శాఖలకు సంబంధించిన వినతులను స్వీకరించారు. ప్రతి వినతిని క్షుణ్ణంగా పరిశీలించిన ఎమ్మెల్యే జిల్లా కలెక్టర్‌తో కలిసి సంబంధిత శాఖల అధికారులకు సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజలకు ప్రభుత్వ సేవలు మరింత పారదర్శకంగా, వేగవంతంగా అందించాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని చేపట్టిందని ఎమ్మెల్యే తెలిపారు. ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని, అక్కడికక్కడే పరిష్కార దిశగా చర్యలు తీసుకోవడం ద్వారా ప్రజలకు మెరుగైన పాలన అందించడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్, వివిధ ప్రభుత్వ శాఖల జిల్లా మరియు మండల స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు మరియు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# నంద్యాల రైల్వే స్టేషన్లో పలు విభాగాలను తనిఖీ

**-జనరల్ మేనేజర్ సందీప్ మాత్యు**




నంద్యాల ప్రతినిధి. జూలై 31 . (పల్లె వెలుగు ):రాష్ట్ర విభజన ఒప్పందాల ప్రకారం జూన్ 1వ తేదీ నుండి దక్షిణ మధ్య రైల్వే రెండు భాగాలుగా విడిపోయి తూర్పు కోస్తా రైల్వే అవతరించిన విషయం విదితమే. ఈ తూర్పు కోస్తా రైల్వే జోన్ కు మొట్టమొదటి జనరల్ మేనేజర్ సందీప్ మాత్యు విశాఖపట్నం నుంచి నంద్యాల వరకు ప్రయాణించి నంద్యాల నుంచి గుంటూరు వరకు అమృత్ భారత్ పథకంలో భాగంగా రైల్వేస్టేషన్ల అభివృద్ధి పనులను సమీక్షించారు. ఈ సందర్భంగా నంద్యాల రైల్వే స్టేషన్లో పలు విభాగాలను తనిఖీ చేశారు. రన్నింగ్ రూము, క్రూ లాబీ, స్టేషన్ మాస్టర్ కార్యాలయం మరియు వివిధ అభివృద్ధి పనులను సమీక్షించారు. అమృత్ భారత్ పథకంలో భాగంగా గతి శక్తి సంస్థ నిర్వహిస్తున్న వివిధ అభివృద్ధి పనులను సమీక్షించి సంతృప్తి వ్యక్తం చేసి సూచనలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనరల్ మేనేజర్ సందీప్ మాధవ్ తో పాటు ప్రిన్సిపల్ చీఫ్ ఇంజనీర్ బి.ఎస్.కె. రాజ్‌కుమార్, ప్రిన్సిపల్ చీఫ్ ఆపరేషన్స్ మేనేజర్ వినీత్ కుమార్, ప్రిన్సిపల్ చీఫ్ సిగ్నల్ మరియు టెలికాం ఇంజినీర్, గుంటూరు డివిజనల్ రైల్వే మేనేజర్ శ్రీమతి సుధేష్ణ సేన్, కె. శ్రీనివాస్,రవితేజ,డా. చి. ప్రదీప్ కుమార్,జి. రత్నాకర్, స్టేషన్ మేనేజర్ చంద్ర శేఖర్, చీఫ్ లోకో ఇన్స్పెక్టర్లు సుధాకర్ రావు, రామన్న, కొండబాబు, లక్ష్మణ రావు, క్రూ కంట్రోలర్ రవి ప్రకాష్, ఇతర రైల్వే అధికారులు మరియు ఉద్యోగులు పాల్గొన్నారు.

# విద్యార్థుల విజయమే సమాజ అభివృద్ధికి పునాది,

**డాక్టర్ మాచాని సోమనాథ్,,,**



ఎమ్మిగనూరు పల్లె వెలుగు జులై 31 మాచాని సోమప్ప మెమోరియల్ ట్రస్ట్ సభ్యులు, రాష్ట్ర టీడీపీ దీజ సెల్ ప్రధాన కార్యదర్శి మాచాని సోమనాథ్ స్థానిక ఎమ్మిగనూరు పట్టణంలోని మాచాని సోమప్ప మెమోరియల్ హాలు యందు ప్రతి సంవత్సరం మాదిరే ఈ సంవత్సరం కూడా పద్మ మాచాని సోమప్ప మెమోరియల్ ట్రస్ట్ తరపున ట్రస్ట్ సభ్యులతో కలిసి ఉచిత పాఠ్యపుస్తకాల పంపిణీ కార్యక్రమానికి హాజరైనారు. ఈ కార్యక్రమానికి ముందుగా పద్మశ్రీ మాచాని సోమప్ప మరియు శే మాచాని రామన్న చిత్రపటాలకు నివాళులర్పించి ఈ సందర్భంగా మాచాని సోమనాథ్ మాట్లాడుతూ

విద్యార్థుల విజయమే సమాజ అభివృద్ధికి పునాది అని, పేద విద్యార్థుల కళ్లలో ఉన్న కలలు కొన్నిసార్లు పరిస్థితుల భారంతో మసకబారిపోతాయి...

అలాంటి కలలకు వెలుగునిచ్చే ప్రయత్నమే పద్మశ్రీ మాచాని సోమప్ప మెమోరియల్ ట్రస్ట్ తరపున




ప్రభుత్వ పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలు అందిస్తూ, వారి భవిష్యత్తుకు ఒక కొత్త ఆశ, ఒక కొత్త దారిని చూపించడానికి ప్రయత్నం చేస్తున్నామని, ప్రభుత్వ పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని, పద్మశ్రీ మాచాని సోమప్ప మెమోరియల్ ట్రస్ట్ తరపున సుమారు 2000 మంది ఎమ్మిగనూరు పట్టణం మరియు పరిసర ప్రాంతాల్లో ఉన్న విద్యార్థిని విద్యార్థులకు సుమారు 30 లక్షల రూపాయల విలువగల పాఠ్యపుస్తకాలను ఉచితంగా పంపిణీ చేయడం జరుగుతున్నదని ఆయన పేర్కొన్నారు. విద్యే విజయానికి మార్గం అనే నమ్మకంతో, నిరుపేద విద్యార్థులకు అండగా నిలుస్తూ వారి విద్యాభివృద్ధికి తోడ్పడటం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యం అని ఆయన పేర్కొన్నారు.

ఈ చిన్న సహాయం, వారి జీవితంలో పెద్ద మార్పుకు ఆరంభం కావాలని కోరుకుంట విద్యార్థుల విజయమే మన సమాజానికి నిజమైన గర్వకారణం. ఈ సేవా కార్యక్రమం ద్వారా అనేక మంది విద్యార్థులు ప్రోత్సాహం పొందుతూ, తమ లక్ష్యాలను చేరుకునే దిశగా ముందుకు సాగాలని ఆకాంక్షిస్తున్నాము అని మాచాని సోమనాథ్ పేర్కొన్నారు.

# న్యాయవాదుల సంఘానికి రూ 50 వేలు విరాళం,



ఎమ్మిగనూరు పల్లె వెలుగు జూలై 31 ఎమ్మిగనూరు పట్టణంలోని న్యాయవాదుల సంఘం తరుపున నూతనంగా మంజూరైన సబ్ కోర్టు మరియు అదనపు కోర్టు భవనాల అభివృద్ధి కార్యక్రమం నిమిత్తం అవసరమైన సహాయ సహకారాలు అందించాలని మంత్రాలయం ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి దృష్టికి తీసుకెళ్లగా ఆయన ఆదేశాల మేరకు వైఎస్సార్సీపీ నేత వై. ప్రదీప్ రెడ్డి చేతుల మీదుగా ఎమ్మిగనూరు పట్టణంలోని భీమా నిలయం లో న్యాయవాదుల సంఘం ప్రతినిధులకు రూ 50 వేల నగదును అందజేశారు. సంఘం తరపున రెడ్డి సోదరులకు కృతజ్ఞతలు తెలిపారు

# రెండేళ్ల పాలన విజయాలను ఇంటింటికీ తీసుకెళ్లిన టీడీపీ.. పోరుమామిళ్లలో ప్రచార కార్యక్రమం

పోరుమామిళ్ల, జులై 31: ( పల్లె వెలుగు )తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం రెండేళ్ల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు సవివరంగా వివరించే లక్ష్యంతో కడప జిల్లా పోరుమామిళ్ల పట్టణంలోని రంగసముద్రం పంచాయతీ గిరి నగర్ 78వ బూత్ పరిధిలో ఇంటింటి ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు బండి ఓబులేసు నాయకత్వం వహించారు. గిరి నగర్ ప్రాంతంలోని ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల గురించి ప్రజలకు వివరించారు. అలాగే ప్రజల సమస్యలను తెలుసుకొని, ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లే ప్రయత్నం చేశారు.

ఈ సందర్భంగా టీడీపీ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు బండి ఓబులేసు మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజా సంక్షేమ కార్యక్రమాలను ప్రతి ఇంటికి చేరవేయాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఐటీ మంత్రి నారా లోకేశ్, పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ప్రజల నుంచి విశేష ఆదరణ లభిస్తోందని, ప్రజల మద్దతు రోజురోజుకు మరింత పెరుగుతోందని అన్నారు.

ఈ ప్రచార కార్యక్రమంలో మహేష్, అజయ్, పందు, పెద్దింటి నాగరాజు తదితర పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# డీఎస్సీ అవకతవకలపై విచారణ జరపాలి

## : మంత్రి నారా లోకేష్ రాజీనామాకు వైయస్సార్ సిపి డిమాండ్...




పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. డీఎస్సీ నియామకాల్లో భారీ ఎత్తున అవకతవకలు జరిగాయని, వీటిపై తక్షణమే సమగ్ర విచారణ జరిపించడంతో పాటు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ తన పదవికి రాజీనామా చేయాలని వైయస్సార్సీపి నంద్యాల జిల్లా అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి, ఎమ్మెల్సీ ఇసాక్ బాషా, మాజీ ఎంపీ పోచ బ్రహ్మానందరెడ్డి, రాష్ట్ర సీఈసీ మెంబర్ మాజీ మార్కెట్ చైర్మన్ పి పి నాగిరెడ్డి ,వైసీపీ నేతలు డిమాండ్ చేశారు. శుక్రవారం నంద్యాల జిల్లా కలెక్టరేట్‌లో డీఆర్డీఓ రామునాయక్‌కు పార్టీ నాయకులతో కలిసి ఆయన వినతిపత్రం అందజేశారు.

ఈ సందర్భంగా కాటసాని రాంభూపాల్ రెడ్డి, ఎమ్మెల్సీ ఇసాక్ బాష మరియు ఇతర నాయకులు మాట్లాడుతూ... డీఎస్సీ ఫలితాల తీరు విస్మయానికి గురిచేస్తోందన్నారు. విద్యాశాఖలో పనిచేస్తున్న ఒక అవుట్ సోర్సింగ్ ఉద్యోగికి ఫస్ట్ ర్యాంక్ రావడం అనేక అనుమానాలకు తావిస్తోందని ఆరోపించారు. నిబంధనలకు విరుద్ధంగా స్పోర్ట్స్ కోటా కింద ఏకంగా 420 మందికి ఉద్యోగాలు కట్టబెట్టడం అత్యంత అన్యాయమని, రేయింబవళ్లు కష్టపడి చదివిన నిజమైన నిరుద్యోగ అభ్యర్థుల భవిష్యత్తును ప్రభుత్వం దారుణంగా దెబ్బతీసిందని మండిపడ్డారు. కేవలం కూటమి/టీడీపీ నాయకులు, కార్యకర్తలకు ఉద్యోగాలు కట్టబెట్టడానికే ఈ నియామకాల ప్రక్రియను వాడుకున్నారని విమర్శించారు. అలాగే, ఎన్నికల సమయంలో ఇచ్చిన 'సూపర్ సిక్స్' హామీలను ప్రభుత్వం పూర్తిగా పక్కనబెట్టిందని ధ్వజమెత్తారు. నిరుద్యోగ యువతకు ఇచ్చిన మాట ప్రకారం తక్షణమే నిరుద్యోగ భృతి చెల్లించాలని, విద్యార్థులకు అందాల్సిన ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలతో పాటు 'వసతి దీవెన' నిధులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రజలను మోసం చేస్తూ పాలన సాగిస్తున్న కూటమి నాయకులు గ్రామాలు, ఇళ్ల వద్దకు వస్తే హామీల అమలుపై నిలదీయాలని ప్రజలకు, నిరుద్యోగులకు ఈ సందర్భంగా వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వైసీపీ కౌన్సిల్ మెంబర్స్ రామలింగారెడ్డి, సాయినాథ్ రెడ్డి, కాటసాని తిరుపాల్ రెడ్డి ,రాష్ట్ర మహిళా విభాగం జనరల్ సెక్రెటరీ శశికళ రెడ్డి, స్టేట్ జనరల్ సెక్రెటరీ ఎస్కే యూనివర్సిటీ బాషా, నంద్యాల జిల్లా పరిశీలకుడు సూర్యనారాయణ రెడ్డి నంద్యాల జిల్లా ఉపాధ్యక్షులు దాల్ మిల్ అమీర్, సుమంత్ రెడ్డి, నంద్యాల జిల్లా వైసీపీ యూత్ అధ్యక్షుడు గుండం నాగేశ్వర్ రెడ్డి, వైసిపి జిల్లా స్టూడెంట్ వింగ్ అధ్యక్షుడు సురేష్, వైసిపి జిల్లా అధికార ప్రతినిధి అనీల్ అమృతరాజ్, వైసీపీ జిల్లా మేధావుల సంఘం అధ్యక్షుడు రసూల్, వైసిపి జిల్లా యూత్ వింగ్ సెక్రెటరీ గగ్గటూరు చంద్రశేఖర్ రెడ్డి, వైసిపి నాయకులు కరుణాకర్ రెడ్డి, సాయిరాం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సమస్యలను పరిష్కారించాలి

**- ఏపీడబ్ల్యూజేఎఫ్**



పల్లెవెలుగు బేతంచెర్ల ప్రతినిధి ( జులై 31 ) జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలని ఏపీడబ్ల్యూజేఎఫ్ నాయకులు వేణుగోపాల్ ,నాగమధు, వెంకటేశ్వర గౌడ్,మద్దిలేటి,మదన్ భూపాల్ నాయుడు,సుబ్బయ్య,దస్తగిరి డిమాండ్ చేశారు. శుక్రవారం బేతంచెర్ల పట్టణంలోని తహశీల్దార్ కార్యాలయం ముందు జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలని డిప్యూటీ తహశీల్దార్ వినతిపత్రాన్ని అందచేశారు. వారు మాట్లాడుతూ... జర్నలిస్టులందరికీ ఇంటి స్థలాలు, పక్కా గృహాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు జర్నలిస్టులపై దాడులను అరికట్టేందుకు ప్రత్యేక చట్టాన్ని ఏర్పాటు చేయాలన్నారు. మీడియా కమిషన్ ఏర్పాటు చేయాలని, 60 సంవత్సరాలు దాటిన జర్నలిస్టులందరికీ పింఛన్ ఇవ్వాలన్నారు . జర్నలిస్టులను అసంఘటిత కార్మికులుగా గుర్తించి కార్మిక భీమాను వర్తింపజేయాలన్నారు.వర్కింగ్ జర్నలిస్ట్ సంక్షేమ నిధి ఏర్పాటు, జర్నలిస్టుల సంక్షేమ నిధి కమిటీ, జర్నలిస్టులపై దాడుల నివారణకు హైపవర్ కమిటీని ఏర్పాటు చేయాలన్నారు. మీడియా అకాడమిక్ గవర్నింగ్ కౌన్సిల్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.

# “ప్రజల కోసం... మీ పార్థసారథి” .

**కార్యక్రమంలో ప్రజా సమస్యలను తెలుసుకున్న ఎమ్మెల్యే డా. పి.వి. పార్థసారథి వాల్మీకి.**





ఆదోని (పల్లె వెలుగు): “ప్రజల కోసం... మీ పార్థసారథి” కార్యక్రమంలో భాగంగా ఆదోని శాసనసభ్యులు డా. పి.వి. పార్థసారథి వాల్మీకి ఈరోజు ఉదయం ఆదోని పట్టణంలోని కుమ్మరిగేరి, మేతర్ మసీద్ ఏరియా, 10వ వార్డు సచివాలయం పరిధిలో ఇంటింటికి పర్యటించి ప్రజలను ప్రత్యక్షంగా కలుసుకుని వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా తాగునీటి సరఫరా, డ్రైనేజీ వ్యవస్థ, పైప్‌లైన్ సమస్యలు, పారిశుద్ధ్య లోపాలు, ఆరోగ్య సంబంధిత ఇబ్బందులు, రహదారులు, వీధి దీపాలు, ఇతర మౌలిక సదుపాయాలపై స్థానికులతో మాట్లాడి వారి వినతులను స్వీకరించారు.ప్రజలు తెలియజేసిన ప్రతి సమస్యను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి, ప్రాధాన్యత ఆధారంగా త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే డా. పి.వి. పార్థసారథి వాల్మీకి హామీ ఇచ్చారు. ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడం, వారి సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపించడం ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, “ప్రజల వద్దకే పాలన... సమస్యలకు శాశ్వత పరిష్కారమే మా లక్ష్యం” అని అన్నారు.
ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్, బీజేపీ వార్డు ఇన్‌చార్జ్ అంజయ్ కుమార్, టీడీపీ నాయకులు రామాంజి, దస్తగిరి, జనసేన నాయకులు శ్రీకాంత్, సచివాలయ సిబ్బంది, మున్సిపల్ అధికారులు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# ఇంటింటా తెలుగుదేశం.

**పట్టణంలోని ఏడో వార్డులో ఇంటింటా ప్రచార కార్యక్రమం.**
**కార్యక్రమంలో పాల్గొన్న తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఉమాపతి నాయుడు.**





ఆదోని (పల్లె వెలుగు): ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు, ఆదోని నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్, మాజీ శాసనసభ్యులు మీనాక్షి నాయుడు ఆదేశాల మేరకు, టిడిపి సీనియర్ నాయకులు ఉమాపతి నాయుడు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 45 రోజుల “ఇంటింటా తెలుగుదేశం” కార్యక్రమంలో భాగంగా ఈరోజు ఆదోని పట్టణంలోని 7వ వార్డులోని కునిమహల్ ప్రాంతంలో ఇంటింటా ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు ప్రతి ఇంటికి వెళ్లి ప్రజలతో ఆత్మీయంగా మమేకమై వారి సమస్యలు, సూచనలు తెలుసుకున్నారు. అలాగే కూటమి ప్రభుత్వం గత రెండు సంవత్సరాల్లో అమలు చేసిన అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించారు. ప్రతి కుటుంబానికి “ఇంటింటా తెలుగుదేశం” కరపత్రాలను అందజేస్తూ ప్రభుత్వం చేపడుతున్న ప్రజాహిత కార్యక్రమాలను వివరించారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమం, అభివృద్ధి ప్రతి ఇంటికి చేరేలా పార్టీ నాయకులు, కార్యకర్తలు కృషి చేస్తున్నారని తెలిపారు.
ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు రంగన్న, జిందే శంకర్, పట్టణ అధ్యక్షులు తిమ్మప్ప
ఈ కార్యక్రమంలో పాల్గొన్న వార్డు నాయకులు సదుల్లా, జాఫర్, రియాజ్, చాంద్ భాషా, అసిఫ్, ఎస్ చాంద్, మహ్మద్ అలీ, తదితరులు పాల్గొన్నారు.
ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, వార్డు ఇన్‌చార్జులు, బూత్ కన్వీనర్లు, కార్యకర్తలు మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సూపర్వైజర్ ను సన్మానించిన వైద్య సిబ్బంది



బండి ఆత్మకూరు పల్లె వెలుగు జూలై 31: బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న నారాయణపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆరోగ్య పర్యవేక్షకులుగా పనిచేస్తున్న చీకటి విజయ లక్ష్మమ్మ పదవీ విరమణ చేసిన సందర్భంగా శుక్రవారం వైద్య సిబ్బంది ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జరిగిన ఒక సమావేశంలో వైద్యాధికారులు దినేష్ బాబు, హేమంత్ సమీరా, ఆరోగ్య విస్తరణ అధికారి వెంకటరమణ, ఆరోగ్య కార్యకర్తలు ఎమ్ ఎల్ హెచ్ పీ లు, విజయ లక్ష్మమ్మను ఘనంగా సన్మానించి సత్కరించారు. 30 సంవత్సరాల పాటు ఆరోగ్య శాఖలో సుదీర్ఘంగా పనిచేసిన విజయ లక్ష్మమ్మ సేవలను వైద్య సిబ్బంది కొనియాడారు.

# రవీంద్ర భారతి హైస్కూల్‌లో బాల్య వివాహాలు, పోక్సో చట్టంపై అవగాహన సదస్సు.



పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. నంద్యాల పట్టణంలోని స్థానిక చెరువు కట్ట సమీపంలో ఉన్న రవీంద్ర భారతి హైస్కూల్‌లో విద్యార్థులకు బాల్య వివాహాల నిరోధక చట్టం, పోక్సో ( పి ఓ సి ఎస్ ఓ) చట్టం మరియు చైల్డ్ హెల్ప్‌లైన్ నంబర్లపై శుక్రవారం ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి చైల్డ్ హెల్ప్‌లైన్ (సి హెచ్ ఎల్) ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ రాజా హుస్సేన్, సిబ్బందితో కలిసి హాజరయ్యారు. పాఠశాల ప్రిన్సిపాల్ దివ్య పర్యవేక్షణలో జరిగిన ఈ సదస్సులో విద్యార్థులకు కీలకమైన అంశాలపై వివరిస్తూ అవగాహన కల్పించారు. కార్యక్రమ ముఖ్య విశేషాలు బాల్య వివాహాల నిర్మూలన, చిన్న వయస్సులోనే పెళ్లిళ్లు చేయడం వల్ల ఎదురయ్యే శారీరక, మానసిక, ఆరోగ్య సమస్యలను మరియు చట్టపరమైన శిక్షలను ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ రాజా హుస్సేన్ వివరించారు.
పోక్సో చట్టం ( పి ఓ సి ఎస్ ఓ): చిన్న పిల్లలపై జరిగే అరాచకాలు, వేధింపుల నుండి రక్షణ పొందేందుకు ఉద్దేశించిన పోక్సో చట్టం గురించి సరళమైన రీతిలో బోధించారు. అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు.
చైల్డ్ హెల్ప్‌లైన్ (1098 / 112): ఏ విధమైన ఆపద వచ్చినా లేదా బాల్య వివాహాలు జరుగుతున్నట్లు తెలిసినా తక్షణమే ఉచిత హెల్ప్‌లైన్ నంబర్లకు ఫోన్ చేసి సమాచారం అందించాలని పిలుపునిచ్చారు. పాఠశాల ప్రిన్సిపాల్ మాధవి రెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల రక్షణకు ఇటువంటి అవగాహన కార్యక్రమాలు ఎంతగానో ఉపయోగపడతాయని, ప్రతి ఒక్క విద్యార్థి తమ హక్కుల పట్ల, చట్టాల పట్ల చైతన్యవంతంగా ఉండాలని తెలిపారు.
ఈ కార్యక్రమంలో చైల్డ్ హెల్ప్‌లైన్ (సి హెచ్ ఎల్) టీమ్ సభ్యులు, పాఠశాల ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అరాచకానికి కేరాఫ్ అడ్రస్ గా మారిన వైసిపి గొడ్డలి పార్టీ.

**మహిళల పట్ల అగౌరవంగా నడుచుకుంటే విడిచి పెట్టే ప్రసక్తే లేదు.**
**ఏపీ స్టేట్ కురుబ కురుమ కార్పొరేషన్ చైర్మన్ మాన్వి దేవేంద్రప్ప.**



ఆదోని (పల్లె వెలుగు): ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రాను రాను వైసీపీ గొడ్డలి పార్టీ నాయకులు అరాచకాలుకు అడ్రస్ గా మారినారు, పది రోజుల కింద జరిగిన ఒక యాక్సిడెంట్ లో వైసిపి మాజీ మంత్రి శిరిడి అప్పలరాజు కుమారుడు బైకుతో ఒక సామాన్య గొర్రెల కాపరదారుడు దానయ్య యాదవుని బైక్ తో గుద్ది చంపినాడు, ఈ కేసులో తమకుమారుడు బదులుగా వేరే యువకుడి పేరు చేర్చి ఎఫ్ ఐ ఆర్ బుక్ చేసినారు, కేసు మార్చడంలో వైసిపి గొడ్డలి పార్టీ నాయకులకు అలవాటుగా మారిపోయింది, ఇది మంచి పద్ధతి కాదు అంతేకాకుండా వైసిపి గొడ్డలి పార్టీ నాయకుడు జగన్మోహన్ రెడ్డి చనిపోయిన గొర్రెల కాపరి కుటుంబాన్నీ పరమార్చకుండా తప్పుడు కేసుల్లో అరెస్ట్ అయిన అప్పలరాజును కార్యకర్తలతో పరమార్పించడానికి జైలుకు వెళ్ళినారు అక్కడ ఉన్న పోలీస్ అధికారులు ప్రొటెక్షన్ ఇస్తుండగా ఒక లేడీ ఎస్సైని దూసుకుంటూ పోవడం సోషల్ మీడియాలో వైరల్ అయింది, మీ నాయకుడికి ఆడవాళ్ళ మీద కొంచమైన కనికరం లేదు మహిళల పట్ల గౌరవం ఉండుంటే తల్లిని చెల్లిని మెడ పెట్టి బయటికి పంపించే వారే కాదు, మహిళలన్న మహిళ అధికారులు అన్న ఈ గొడ్డలి పార్టీ నాయకులకు పడదు అందుకే ఇలా ప్రవర్తిస్తున్నారు, కానీ ఇక్కడ ఉండేది సిబిఎన్ మహిళల పట్ల అగౌరవంగా నడుచుకుంటే చట్టపరంగా శిక్ష విధించడంలో వెనక్కి జరిగే ప్రసక్తే లేదు ఈ వైసీపీ గుడ్డలు పార్టీ నాయకుడు రాష్ట్ర అభివృద్ధి కోసం సంక్షేమం కోసం ప్రజలకు మేలుకోరే విషయంలో బయటికి రాడు తమ పార్టీ నాయకులు మర్డర్ చేస్తే వాళ్లని పరమార్పించడానికి మాత్రం బెంగళూరు ప్యాలెస్ నుంచి బయటికి వచ్చి అరాచకంగా ప్రవర్తించడం వాళ్ల వృత్తిగా చేసుకున్నారు, ఎవరితో అన్న పెట్టుకోవచ్చు కానీ రైతులతో ప్రజలతో ఎప్పుడు తప్పుగా అహంకారంతో నడుచుకుంటే మాత్రం ప్రజలకు ఎలా తొక్కలా బాగా తెలుసు 151 సీట్ నుంచి 11 సీటు దాకా వచ్చినారంటే మీ అహంకారం ఏంటో మీ అరాచకాలు ఏంటో ప్రజలకు బాగా తెలుసు రాబోయే కాలంలో గుర్తింపు లేకుండా పోతారు అని వైసిపి గుడ్డలు పార్టీ నాయకులకు హెచ్చరించారు.

## శ్రీశైలం నియోజకవర్గం లోని సుండిపెంట గ్రామంలో వన్ మంత్ -- ఫోర్ విజిట్” ప్రత్యేక
# “ప్రజా సమస్యల పరిష్కార వేదిక” కార్యక్రమం ఏర్పాటు.

- ప్రత్యేక పి జి ఆర్ ఎస్ ద్వారా ప్రజాసమస్యల పరిష్కారానికి కృషి.
- జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ ఐపీఎస్.

పల్లె వెలుగు నంద్యాల క్రైమ్. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు ఆదేశాలమేరకు నంద్యాల జిల్లా శ్రీశైల నియోజకవర్గంలోని సుండిపెంట గ్రామం నందు రెడ్డి వారి కళ్యాణ మండపంలో నేడు ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు “ వన్ మంత్ ఫోర్ విజిట్” కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని ఈ కార్యక్రమం ద్వారా అధికారులు ప్రజలకు మరింత చేరువై వారి సమస్యలను పరిష్కరించేందుకు ఇది చక్కని అవకాశం అని జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమం నందు ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి , జిల్లా కలెక్టర్ రాజకుమారి గనియా , జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ ,జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్ , మరికొందరు జిల్లా అధికారులు కలసి ప్రత్యేక “ “ప్రజాసమస్యల పరిష్కార వేదిక “ద్వారా ప్రజల నుండి వినతులు స్వీకరించారు. అధికారులు వారి వారి శాఖల వారీగా ఫిర్యాదుదారులతో నేరుగా మాట్లాడి ఫిర్యాదులు స్వీకరించి అక్కడికక్కడే పరిష్కారమయ్యే సమస్యలను సంబంధిత



అధికారుల ద్వారా పరిష్కరించడంతోపాటు మరికొన్నింటినీ క్షేత్రస్థాయిలో పర్యటించి పరిష్కరించే దిశగా కృషి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించడం జరిగింది. ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారంపై అధిక ప్రాధాన్యత నిస్తోందని ప్రతి అధికారి బాధ్యతాయుతంగా వ్యవహరించి అవసరమైన చోట క్షేత్రస్థాయిలో పర్యటించి సమస్యలు పరిష్కరిస్తారని భరోసా కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ...ప్రజల నుంచి అందిన ఫిర్యాదులను అత్యంత ప్రాధాన్యతతో పరిగణించి, నిర్దేశిత గడువులోగా పరిష్కరించడం జరుగుతుందని, ఫిర్యాదుల పట్ల నిర్లక్ష్యం వహించరాదని సంబంధిత అధికారులను ఆదేశించారు.

# జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలి


**ఏపీడబ్ల్యూజేఎఫ్ ఆధ్వర్యంలో తాహసిల్దారుకు జర్నలిస్టుల వినతిపత్రం**

,ఆళ్లగడ్డ ప్రతినిధి జూలై 31 పల్లె వెలుగు రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలని ఏపీడబ్ల్యూజేఎఫ్ ఆళ్లగడ్డ తాలూకా అధ్యక్షులు కరణం శ్రీనివాసరావు, రాష్ట్ర సభ్యులు ముల్లా నిజాముద్దీన్, కోశాధికారి నాగరాజు అన్నారు. జర్నలిస్టుల డిమాండ్స్ డే ను పురస్కరించుకొని ఆళ్లగడ్డ ఏపీడబ్ల్యూజేఎఫ్ ఆధ్వర్యంలో శుక్రవారం జర్నలిస్టులు తాహసిల్దార్ కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేశారు. అనంతరం తాసిల్దార్ జ్యోతి రత్న కుమారికి వినతిపత్రం సమర్పించారు. ఈ నిరసన కార్యక్రమానికి ఏపీయూడబ్ల్యూజే జిల్లా కార్యదర్శి సిహెచ్ బ్రహ్మం, ఆంధ్ర ప్రదేశ్ స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఓబులం ప్రసాద్ లు పాల్గొని మద్దతు తెలిపారు. అనంతరం జర్నలిస్టు సంఘాల నాయకులు మాట్లాడుతూ జర్నలిస్టులు అందరికీ ఇంటి స్థలాలు, పక్కా గృహాలు మంజూరు చేయాలన్నారు. 60 సంవత్సరాలు దాటిన జర్నలిస్టులందరికీ పెన్షన్ ఇవ్వాలన్నారు. జర్నలిస్టులను అసంఘటిత కార్మికులుగా గుర్తించి కార్మిక బీమాను వర్తింపజేయాలన్నారు. జర్నలిస్టులపై దాడుల నివారణకు హై పవర్ కమిటీ ఏర్పాటు చేయాలన్నారు. గతంలో మాదిరిగా రైల్వే ఆ పాసులను కూడా మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు ఇస్మాయిల్ బేగ్, మహమ్మద్ హుస్సేన్, అక్షింతల శ్రీనివాసులు, టీవీఎస్ వి ప్రసాద్, డిడి భాష, ఏబీఎన్ సురేష్, వల్లంకొండు సాయి సుదర్శన్, ఓబులేసు తదితరులు పాల్గొన్నారు.



# బోసిపోయిన కేసీ కాలువ





బండి ఆత్మకూరు పల్లె వెలుగు జూలై 31 : ఖరీఫ్ సీజన్లో ఈపాటికి నిండుకుండలా ప్రవహిస్తూ ఉండాల్సిన కర్నూల్ కడప కాలువ ప్రస్తుతం బోసిపోయి రైతులను వెక్కిరించే విధంగా తయారయింది. కర్నూల్ కడప కాలువలో తుండు విపరీతంగా పెరగడంతో పాటు, అడుగుకు పైగా పూడిక పేరుకొని పోవడంతో, రైతులు కాలువను చూసి దిగులు చెందుతున్నారు. గత ఏడాది ఖరీఫ్ సీజన్లో సమృద్ధిగా వర్షాలు కురియడంతో, శ్రీశైలం జలాశయం నిండుకుండలా మారిపోయింది. దీనితో గత ఏడాది ఖరీఫ్ సీజన్లో 15 రోజుల ముందు కర్నూలు కడపకు నీళ్లు రావడంతో అన్నదాతలు ఆనందంతో వరి సాగుకు పూనుకొన్నారు. సమృద్ధిగా పంటలు కూడా పండటంతో రైతులు పరమానంద భరితులయ్యారు. ప్రస్తుతం ఖరీఫ్ సీజన్ ప్రారంభమై 50 రోజులు పైబడుతున్నప్పటికీ సకాలంలో సమృద్ధిగా వర్షాలు కోయకపోవడంతో కాలువలు బోసిపోతున్నాయి. ఎల్లీనో ప్రభావం కారణంగా వర్షాభావ పరిస్థితులు నెలకొనడంతో రైతులు అయోమయంలో ఉండిపోతున్నారు. నంద్యాల జిల్లాలో జూలై నెలలో ప్రాథమిక అంచనా ప్రకారం సగటు వర్షపాతం 142 మిల్లీమీటర్లు కాగా 40.7 మిల్లీమీటర్లు మాత్రమే వర్షం కురిసింది. బండి ఆత్మకూరు మండలంలో జూలై నెలలో సాధారణ వర్షపాతం 176.6 మిల్లీమీటర్లు కాగా 74 మిల్లీమీటర్ల వర్షం కురిసినట్లుగా వర్షపాతం నమోదు అయింది. అడపాదడపాగా కురుస్తున్న వర్షాలతోటి రైతులు వరి సాగుకు పూనుకుంటున్నారు. ఎల్లినో ప్రభావం కారణంగా రైతులు ఆరుపడి పంటల వైపు మొగ్గు చూపాలని వ్యవసాయ శాఖ తోపాటు శాస్త్రవేత్తలు చెబుతూ ఉన్నప్పటికీ రైతులు ఈ విషయంపై పెద్దగా శ్రద్ధ వహించడం లేదు. బండి ఆత్మకూరు మండలం పరిధిలోని రెండువేల ఎకరాల్లో రైతులు వరి సాగుకు పూనుకున్నారు.. పరమటూరు, ఈర్నపాడు, వెంగళ్రెడ్డిపేట, కడమల కాల్వ గ్రామాల్లోని రైతులు బోర్ల కింద ఇప్పటికే వరి నాట్లు వేశారు. ఏ కోడూరు పార్నపల్లి బి కోడూరు గ్రామాలలోని రైతులు దాదాపు 600 ఎకరాల్లో డ్రై షోయింగ్ విధానం ద్వారా వరిని సాగు చేసినట్లుగా తెలుస్తోంది. పై ప్రాంతాలలో సమృద్ధిగా వర్షాలు కురుస్తున్న కారణంగా శ్రీశైలం జలాశయానికి నీళ్లు వస్తున్నాయని సోషల్ మీడియాలో కథనాలు వస్తూ ఉండటంతో రైతులు ఆశల పల్లకిలో ఊరేగుతున్నారు. మరోవైపు ప్రతిరోజు ఇబ్బడి ముబ్బడిగా వర్షాలు కురుస్తుండటంతో, ఎప్పుడైనా కాల్వకు నీళ్లు రాకపోతాయని కూడా రైతులు ఎదురుచూస్తున్నారు. మరోవైపు మేఘాలు మబ్బులు కూడా రైతులను వెక్కిరిస్తూ ఉన్నాయి. ఆకాశంలో మేఘాలు నిండుకుండలా ప్రతిరోజు కనిపిస్తూ ఉండటంతో, భారీ వర్షాలు కురుస్తాయని రైతులు ఎదురుచూస్తున్నప్పటికీ, ఎల్లినో ప్రభావం కారణంగా రైతులు ఆశించిన రీతిలో వర్షాలు కురియడం లేదు. ఈ ఏడాది ఖరీఫ్ సీజన్ మాత్రం అన్నదాతలను అవస్థలు పెట్టే పరిస్థితి ఉంటుందని పరిశీలకులు భావిస్తున్నారు.

# ఘనంగా ప్రపంచ స్నేహితుల దినోత్సవ వేడుకలు

- లక్ష్మీ నగర్ పార్కులో ఘనంగా ప్రపంచ స్నేహితుల దినోత్సవం
- స్నేహం ధైర్యాన్ని ఆత్మవిశ్వాసాన్ని ఇస్తుంది

హైదరాబాద్ . జూలై 31 . (పల్లె వెలుగు ):స్నేహాని కన్న మిన్న లోకాన
మరేది లేదురా నిజమైన స్నేహం మనిషికి ధైర్యాన్ని స్థైర్యాన్ని ఆత్మవిశ్వాసాన్ని త్యాగశీలతను అలవరుస్తుందని.స్నేహం మార్కెట్లో కొంటె దొరకదని ప్రముఖ పత్రిక రచయిత కాలమిస్ట్ తెలంగాణ ఎకనామిక్ ఫోరం రాష్ట్ర అధ్యక్షులు నేదునూరి కనకయ్య అన్నారు.ప్రపంచ స్నేహితుల దినోత్సవ వేడుకలు సందర్భంగా అత్తాపూర్ యోగా సెంటర్ ఆధ్వర్యంలో అత్తాపూర్ లోని లక్ష్మీ నగర్ పార్కులో స్నేహితుల దినోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి.లక్ష్మీ నగర్ పార్క్ అధ్యక్షులు మహేందర్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి తెలంగాణ ఎకానామిక్ ఫోరం రాష్ట్ర అధ్యక్షులు ప్రముఖ రచయిత కాలమిస్ట్ నేదునూరి కనకయ్య ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు స్నేహం యొక్క విశిష్టతను వివరిస్తూ స్వయంగా రాసిన ఒక అద్భుతమైన కవిత చదివి వినిపించారు. స్నేహబంధం లోని లోతును ఆవిష్కరించిన ఆయన కవిత అక్కడికి



వచ్చిన వారందరిని ఎంతగానో ఆలోచింపజేసింది.కార్యక్రమంలో పాల్గొన్న అత్తాపూర్ యోగా సెంటర్ గురువు మహేందర్ మాట్లాడుతూ నిత్య జీవితంలో ఒత్తిడిని జయించ డానికి యోగతో పాటు మంచి స్నేహితుల తోడ్పాటు నవ్వు ఎంతో అవసరం అన్నారు.ప్రముఖ విద్యావేత్తలకు.ఘన సన్మానంలి
గత నాలుగు దశాబ్దాలుగా (40 ఏళ్ళుగా) బోధనా రంగంలో విశేష సేవలు చేసివిద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిన ఆర్దికవేత్త తెలంగాణ ఎకనామిక్ ఫోరం అధ్యక్షులు నేదునూరి కనకయ్య ని రిటైర్డ్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ మహోహర రావు నిఅత్తాపూర్ యోగా సెంటర్ గురువు లక్ష్మీ నగర్ పార్క్ అధ్యక్షులు పి'మహేందర్ మరియు యోగా సెంటర్ సభ్యులు ఏబీసీ లాఫింగ్ క్లబ్ వాకర్స్ అసోసియేషన్ సభ్యులు పూలమాల శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ వేడుకల్లో అత్తాపూర్ యోగా సెంటర్ సభ్యులు ఏబీసీ లాఫింగ్ క్లబ్ సభ్యులు సరిత కుమారి శ్రీమతి విజయశ్రీ శ్రీమతి అనురాధ లక్ష్మి చంద్రారెడ్డి ప్రభాకర్ వెంకటపతి రాజు నేదునూరి కనకయ్య పంచాక్షేశ్వరరావు పి మహేందర్ డాక్టర్ మనోహరావ్ ఎన్ ప్రభాకర్ రావు రాంమోహన్ రావు వెంకటరెడ్డి కల్కి మూర్తి బ్రహ్మయ్య నాయుడు రవి ప్రసాద్ చిన్న విజయ్ తదితరులు హాజరయ్యారు.

# కల్లూరులో పార్వతమ్మ ప్రజా ప్రభంజనం!

**'విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ చైర్‌పర్సన్' రాకతో పులకరించిన వీకర్ సెక్షన్ కాలనీ**
**నీరాజనాలు పట్టిన మహిళలు, వృద్ధులు.. 'కూటమి రెండేళ్ల ప్రగతి'పై కమ్మరి పార్వతమ్మ మార్క్ ముద్ర**





పల్లె వెలుగు కర్నూలు బ్యూరో అపారమైన నిబద్ధత, చెరగని చిరునవ్వు, నిరంతరం ప్రజల్లో ఉండే సమర్థవంతమైన నాయకత్వంతో ఏపీ విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ చైర్‌పర్సన్, నంద్యాల పార్లమెంట్ మహిళా అధ్యక్షురాలు శ్రీమతి కమ్మరి పార్వతమ్మ కల్లూరు గడ్డపై ప్రజాభిమానాన్ని సునామీలా తిరగరాస్తున్నారు. కూటమి ప్రభుత్వం రెండేళ్ల సఫలీకృత పాలనను పురస్కరించుకుని చేపట్టిన "రెండేళ్ల నమ్మకం -- అభివృద్ధి -- సంక్షేమం" కార్యక్రమంలో భాగంగా శుక్రవారం కల్లూరు మండలం వీకర్ సెక్షన్ కాలనీ, నాగుల కట్ట ఏరియాలో పార్వతమ్మ ఆధ్వర్యంలో నిర్వహించిన 'ఇంటింటికి తెలుగుదేశం' ప్రచారం ఓ పండుగ వాతావరణాన్ని తలపించింది.

ఆత్మీయ పలకరింపులు.. పల్లె పల్లెనా బ్రహ్మరథం: పచారంలో భాగంగా పార్వతమ్మ గారు ప్రతి ఇంటా అడుగుపెడుతుంటే కాలనీ మహిళలు హారతులు పట్టి, ఆత్మీయంగా స్వాగతం పలికారు.
అక్కచెల్లెమ్మలను కౌగిలించుకుని, అవ్వాతాతల ఆశీస్సులు తీసుకుంటూ ఆమె చూపిన ఆప్యాయత స్థానికులను విశేషంగా ఆకట్టుకుంది. కూటమి ప్రభుత్వం గత రెండేళ్లలో చేపట్టిన విప్లవాత్మక సంక్షేమ పథకాలు, మౌలిక వసతుల కరపత్రాలను స్వయంగా చేతికి అందిస్తూ, ప్రతి కుటుంబానికీ ప్రభుత్వ ఫలాలు తక్కేలా అవగాహన కల్పించారు.
"రాష్ట్రంలో పేదరికం లేని సమాజ స్థాపనే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోంది. ముఖ్యమంత్రి ఆశయాలకు అనుగుణంగా ప్రతి గడపకూ సంక్షేమ పథకాలను చేర్చడమే నా లక్ష్యం. కష్టాల్లో ఉన్న ప్రతి ఒక్కరికీ అండగా నిలబడేందుకు నేను ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటాను."
--- శ్రీమతి కమ్మరి పార్వతమ్మ, ఏపీ విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ చైర్‌పర్సన్

స్పాట్‌లోనే స్పందన.. భరోసా ఇచ్చిన నాయకురాలు: కాలనీవాసులు ఎదుర్కొంటున్న సమస్యలను పార్వతమ్మ ఎంతో ఓపికతో విని, అక్కడికక్కడే అధికారులతో ఫోన్‌లో మాట్లాడి త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. సమస్య చిన్నదైనా వెంటనే స్పందిస్తూ ఆమె చూపిన ధైర్యం, ఇచ్చిన భరోసాతో ప్రజలు హర్షాతిరేకాలు వ్యక్తం చేశారు. జనసంద్రమైన ప్రచారం.. కదం తొక్కిన నాయకులు: పార్వతమ్మ గారి పిలుపుతో నియోజకవర్గ టీడీపీ శ్రేణులు, మహిళలు, యువత ఉత్సాహంగా తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో 37వ వార్డు ఇంచార్జ్ సుతారు రాఘవేంద్ర, క్లస్టర్ కో-కన్వీనర్ కాసాని మహేష్ గౌడ్, సీనియర్ కార్యకర్త ఇమ్మానియేల్, యూనిట్ ఇంచార్జ్ ఖాదర్ వలి, బూత్ ఇంచార్జీలు సుబ్బరాయుడు, బాలకృష్ణ, అనిల్, అన్వర్లతో పాటు భారీ సంఖ్యలో జనవాహిని పాల్గొని 'ఇంటింటికి తెలుగుదేశం' ప్రచారాన్ని విజయవంతం చేశారు.

## ప్యాపిలి టీడీపీ నాయకుడు తొప్పెల శ్రీనివాసులుపై సస్పెన్షన్ ఎత్తివేత



?ప్యాపిలి,పల్లె వెలుగు ప్యాపిలి మండలానికి చెందిన ప్రముఖ తెలుగుదేశం పార్టీ నాయకులు, మాజీ ఎంపీపీ తొప్పెల శ్రీనివాసులు పై గతంలో విధించిన సస్పెన్షన్‌ను పార్టీ అధిష్టానం ఎత్తివేసింది. ఈ మేరకు నంద్యాల జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షురాలు, పాణ్యం శాసనసభ్యురాలు గౌరు చరితా రెడ్డి ఒక అధికారిక ప్రకటన ద్వారా తెలియజేశారు.
?రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధిష్టానం జారీ చేసిన ఆదేశాల మేరకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆమె స్పష్టం చేశారు. గతంలో చోటుచేసుకున్న పలు పరిణామాల వల్ల శ్రీనివాసులుపై సస్పెన్షన్ వేటు పడిందని, ప్రస్తుతం ఆ సస్పెన్షన్‌ను పూర్తిస్థాయిలో తొలగిస్తున్నట్లు వెల్లడించారు. ?కృతజ్ఞతలు తెలిపిన శ్రీనివాసులు ?తనపై సస్పెన్షన్ ఎత్తివేతకు సహకరించిన డోన్ ఎమ్మెల్యే కోట్ల సూర్య ప్రకాష్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మలకు తొప్పెల శ్రీనివాసులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. పార్టీ బలోపేతానికి, డోన్ నియోజకవర్గంలో పార్టీ విజయానికి నిరంతరం శ్రమిస్తానని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ?మండల కార్యకర్తల హర్షం
?పార్టీ అధిష్టానం తీసుకున్న ఈ నిర్ణయంతో తొప్పెల శ్రీనివాసులు తిరిగి తెదేపా కార్యకలాపాల్లో చురుగ్గా పాల్గొననున్నారు. సస్పెన్షన్ ఎత్తివేత వార్త తెలియగానే ప్యాపిలి మండల టీడీపీ శ్రేణులు, ఆయన మద్దతుదారులు, అభిమానులు హర్షం వ్యక్తం చేశారు.

## జర్నలిస్ట్ ల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ తహసిల్దార్ నాగ వీణ కు వినతి పత్రం.

రుద్రవరం.పల్లె వెలుగు:ప్రింట్ మీడియా ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని



కోరుతూ రుద్రవరం తహసిల్దార్ నాగ వీణ కు జర్నలిస్టులు శుక్రవారం వినతి పత్రం అందజేశారు.ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ రాష్ట్ర యూనియన్ పిలుపు మేరకు రుద్రవరం మండలం ఏపీడబ్ల్యూజేఎఫ్ ఆధ్వర్యంలో జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జర్నలిస్టులు మాట్లాడుతూ ప్రభుత్వము స్పందించి ఇంటి స్థలాలు, బీమా పథకం , పెన్షన్, ఏసీ బస్సుల్లో ప్రయాణం, అవార్డులు, తదితర డిమాండ్లు పరిష్కరించాలని కోరుతూ వినతిపత్రం అందజేయడం జరిగినదన్నారు.ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు జిసి నాగయ్య, గంటా జాన్, బైరి మోహన్, లక్కమల్ల నాగ మద్దిలేటి, పలుకూరి ఇమ్మానియెల్, యాట ఆంజనేయులు, షేక్ షాషావలి , చిన్న నరసింహ,కాటం కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మండల విద్యాధికారి కి వీడ్కోలుసన్మానం

**ఎంఈఓ-2 రామచంద్రయ్య దంపతులను సన్మానిస్తున్న ఉపాధ్యాయులు అధికారులు**



దొర్నిపాడు జులై 31 పలివెలుగు న్యూస్ దొర్నిపాడుమండలవిద్యాధికారి-2గా విధులు నిర్వహిస్తున్న రామచంద్రయ్య శుక్రవారం పదవీ విమరణ అయ్యారు. ఆయనను ఉపాధ్యాయ బృందము మండల అధికారులు ఘనంగా సత్కరించి సన్మానం చేశారు ఈసందర్భంగా ఎంపీడీఓ సావిత్రి, డీప్యూటీ ఎంపీడీఓలు శివప్రసాద్, చంద్రమౌళి, ఎంఈఓ మనోహర్రెడ్డిలతోపాటు ఉపాధ్యాయులుసత్కరించి జ్ఞాపికలను అందజేశారు. అనంతరం ఆయన చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో హెచ్ఎంలు చెన్నకేశ్వరి, ఆదిలక్ష్మి ఉపాధ్యాయులు ప్రజ్ఞ నరసింహారెడ్డి, రామచంద్రారెడ్డి, రామనందకిశోర్రెడ్డి, ప్రకాశ్, సుబ్బరాజు, తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యమ యోధుడు పెద్ది సుదర్శన్ రెడ్డికి ఘన అశ్రునివాళి

**తెలంగాణ సమాజానికి తీరని లోటని టీఆర్ఎస్ నాయకుల నివాళి**

నాగారం, జూలై 31 (పల్లె వెలుగు): తెలంగాణ ఉద్యమకారుడు, నర్సంపేట మాజీ ఎమ్మెల్యే




పెద్ది సుదర్శన్ రెడ్డి మృతి తెలంగాణ సమాజానికి తీరని లోటని టీఆర్ఎస్ పార్టీ నాయకులు పేర్కొన్నారు. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ శనివారం నాగారంలో ఘనంగా అశ్రునివాళి అర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పెద్ది సుదర్శన్ రెడ్డి చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. ఉద్యమ స్ఫూర్తిని భావితరాలకు అందించడం ప్రతి తెలంగాణ వాది బాధ్యత అని పేర్కొన్నారు. అనంతరం రెండు నిమిషాల మౌనం పాటించి ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నాగారం టీఆర్ఎస్ పార్టీ నాయకులు, మాజీ వార్డ్ సభ్యులు చిన్నంరాజ్ సాయినాథ్ గౌడ్, ప్రజాప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు, ఉద్యమ అభిమానులు పాల్గొని పెద్ది సుదర్శన్ రెడ్డి సేవలను స్మరించుకున్నారు.

## ఎస్ఐఆర్ ఓటరు జాబితా సవరణపై కాంగ్రెస్ నేతల పర్యవేక్షణ.. నాలుగు పోలింగ్ బూతుల పరిశీలన

**కాంగ్రెస్ పార్టీ డిసిసి కార్యదర్శి బక్కని నర్సింగరావు**



మేడ్చల్ జూలై 31: పల్లె వెలుగు దినపత్రిక. ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమం పారదర్శకంగా, నిబంధనల మేరకు కొనసాగాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు అధికారులను కోరారు. చీర్యాల--కీసర డివిజన్ పరిధిలోని నాలుగు పోలింగ్ బూతులను శుక్రవారం పరిశీలించిన వారు, ఓటరు నమోదు ప్రక్రియను క్షేత్రస్థాయిలో సమీక్షించారు.ఈ సందర్భంగా బూత్ లెవల్ అధికారులతో ( బి ఎల్ ఓలు) మాట్లాడిన నాయకులు, ప్రతి అర్హుడైన ఓటరికి అవకాశం కల్పించేలా ఇంటింటికీ వెళ్లి ఫారాల సేకరణను వేగవంతం చేయాలని సూచించారు. ఎలాంటి పొరపాట్లు లేకుండా ఓటరు జాబితా సవరణ ప్రక్రియను పటిష్టంగా నిర్వహించాలని కోరారు.అలాగే ఇప్పటి వరకు ఫారాలు తిరిగి సమర్పించని ఓటర్ల వివరాలను సంబంధిత రాజకీయ పార్టీల బూత్ లెవల్ ఏజెంట్లకు () అందజేయాలని అధికారులకు సూచించారు. దీంతో పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను వేగంగా పూర్తి చేసి, అర్హులైన ప్రతి ఓటరు పేరు జాబితాలో నమోదయ్యేలా చర్యలు తీసుకోవచ్చని అభిప్రాయపడ్డారు. ఓటరు జాబితా సవరణ ప్రజాస్వామ్యానికి అత్యంత కీలకమైన ప్రక్రియ అని, అర్హులైన ఒక్క ఓటరు కూడా జాబితా నుంచి మినహాయింపుకు గురికాకుండా అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలని నాయకులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో డీసీసీ కార్యదర్శి బక్కని నర్సింగరావు, మాజీ కాంగ్రెస్ పార్టీ కీసర మండల అధ్యక్షుడు కోల కృష్ణ యాదవ్, సీనియర్ నాయకులు శివలింగాల శ్రీనివాస్ గౌడ్, ఏలూరు శ్రీను, సింగిరెడ్డి హనుమంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే తమ లక్ష్యం

**- ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ**





ఆళ్లగడ్డ ప్రతినిధి జూలై 31 పల్లె వెలుగు : ప్రజల సమస్యల పరిష్కారమే తమ లక్ష్యమని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ అన్నారు. పట్టణంలోని ఎమ్మెల్యే కార్యాలయంలో శుక్రవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహించారు. సందర్భంగా ఎమ్మెల్యే ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ఈ కార్యక్రమానికి ఆళ్లగడ్డ నియోజకవర్గంలోని పలు గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరై తమ వ్యక్తిగత, గ్రామీణ సమస్యలను ఎమ్మెల్యే కు వివరించారు. ప్రజల నుంచి వచ్చిన ప్రతి వినతిని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ విని సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యలను పరిష్కరించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కారానికి తమ ప్రభుత్వం ఎల్లప్పుడూ ప్రాధాన్యత ఇస్తుందన్నారు. ప్రతి ఒక్కరికి న్యాయం జరిగేలా కృషి చేస్తామన్నారు.

## ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని వేగవంతం చేయాలి



కీసర, జూలై 31 (పల్లె వెలుగు): ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ ఆర్ ఐ) కార్యక్రమం చివరి దశకు చేరుకున్న నేపథ్యంలో కీసర డివిజన్ అధ్యక్షుడు కోళ్ల బాలరాజు యాదవ్ క్షేత్రస్థాయిలో పార్టీ శ్రేణులను సమాయత్తం చేస్తున్నారు. కార్యక్రమంలో భాగంగా యాదగిరిపల్లి గ్రామంలో సీనియర్ నాయకుడు కందికొండ చంద్రశేఖర్ గౌడ్ నివాసంలో బూత్ అధ్యక్షులు, బీఎల్ఏ-2లతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా కోళ్ల బాలరాజు యాదవ్ మాట్లాడుతూ, ఎస్ఐఆర్ కార్యక్రమానికి కేవలం మూడు రోజులు మాత్రమే మిగిలి ఉన్నందున ప్రతి బీఎల్ఏ-2 పూర్తి సమయం కేటాయించి ఇంటింటికీ వెళ్లి పార్టీ నిర్దేశించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించాలని సూచించారు. ప్రతి గ్రామంలో కార్యక్రమాన్ని వేగవంతం చేసి నిర్ణీత గడువులోగా లక్ష్యాలను పూర్తి చేయాలని పిలుపునిచ్చారు. బీఎల్ఓలు, సంబంధిత అధికారులు కూడా సమన్వయంతో పనిచేసి ప్రక్రియను సజావుగా నిర్వహించాలని కోరారు. అనంతరం కార్యకర్తలతో కలిసి అల్పాహారం చేశారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ రూరల్ జిల్లా అధ్యక్షుడు బుద్ధి శ్రీనివాస్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు జిల్లాల తిరుమల్ రెడ్డి, కీసర డివిజన్ ఇన్‌చార్జి, జిల్లా వైస్ ప్రెసిడెంట్ గౌరారం జగన్ గౌడ్, జిల్లా కార్యదర్శి బోడ శ్రీనివాసరావు, మాజీ మండల అధ్యక్షుడు దేశం మల్లేష్ గౌడ్, జిల్లా బీజేపీకేఎం ప్రధాన కార్యదర్శి కొలిచేలిమి కృష్ణ, ప్రధాన కార్యదర్శులు నల్ల వెంకటరెడ్డి, అబ్రబోయిన నాగరాజు ముదిరాజ్, మండల నాయకులు గోసుల శ్రీనివాస్, తరే సత్యనారాయణ, ఉప్రోజీ నరసింహాచారి, పొట్ట ఆంజనేయులు, నర్సంపల్లి శ్రీనివాస్ రెడ్డి, వెంకట్ యాదవ్, దుర్గం వేణు యాదవ్, బర్లపాటి ఆంజనేయులు, బత్తుల కుమార్, బర్లపాటి నర్సింగ్‌రావు, రామిడి ప్రభాకర్ రెడ్డి, దాయర శ్రీనివాస్, కొండల్ రెడ్డి, చీర బాలేష్, చందర్ తదితరులు పాల్గొన్నారు..

## ఓటర్ల సవరణ ప్రక్రియలో రాజకీయ పార్టీలు భాగస్వాములు కావాలి

**-నోటీసు అంటే ఓటు తొలగింపు కాదు.. కన్ఫర్మేషన్ మాత్రమే: జాయింట్ కలెక్టర్ & ఇఆర్ఓ**

**- కర్నూలు కలెక్టరేట్‌లో పాణ్యం నియోజకవర్గ ఆల్‌పార్టీ సమావేశం**





పల్లె వెలుగు కర్నూలు బ్యూరో పాణ్యం నియోజకవర్గానికి సంబంధించిన ఓటర్ల జాబితా ప్రత్యేక సంక్షిప్త సవరణ (ూ×=) ప్రక్రియలో రాజకీయ పార్టీలు, బిఎల్ఏల సహకారం ప్రశంసనీయమని, తదుపరి ప్రక్రియలో కూడా ఇదే తరహా సహకారాన్ని అందించాలని పాణ్యం నియోజకవర్గ ఈఆర్ఓ (జు=ూ), కర్నూలు జాయింట్ కలెక్టర్ పిలుపునిచ్చారు. శుక్రవారం కర్నూలు కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో పాణ్యం నియోజకవర్గానికి సంబంధించి అన్ని గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ, పాణ్యం నియోజకవర్గానికి చెందిన డ్రాఫ్ట్ ఎలక్టోరల్ రోల్స్ (ఓటర్ల జాబితా), సర్వీస్ ఓటర్లు, ూూణణ జాబితాలకు సంబంధించిన సాఫ్ట్ కాపీలను సమావేశంలో రాజకీయ పార్టీల ప్రతినిధులకు అందజేశారు. ఇప్పటివరకు నిర్వహించిన ఎస్.ఐ.ఆర్ (ూ×=) ఆక్టివిటీ పురోగతిని వివరించారు.

**ఆగస్టు 30 వరకు క్లెయిమ్స్, అభ్యంతరాలకు అవకాశం:**

ఓటర్ల జాబితా సవరణ తదుపరి ప్రక్రియలో భాగంగా ఈనెల (ఆగస్టు) 30వ తేదీ వరకు క్లెయిమ్స్, అభ్యంతరాలను సమర్పించవచ్చని తెలిపారు. వచ్చిన అభ్యంతరాలన్నింటినీ సెప్టెంబర్ 28వ తేదీ నాటికి పరిశీలించి డిస్పోజ్ చేయడం జరుగుతుందని వివరించారు. రాబోయే రెండు మూడు రోజుల్లో జిల్లా ఎన్నికల అధికారి ద్వారా డ్రాఫ్ట్ రోల్ ఫిజికల్ కాపీలను అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులకు అందజేస్తామని చెప్పారు.

"ఓటర్లకు నోటీసులు ఇచ్చారంటే ఓటు తొలగిస్తున్నారని భావించవద్దు. అది కేవలం పత్రాల సేకరణ, ఓటు నిర్ధారణ (కన్ఫర్మేషన్) ప్రక్రియ మాత్రమే. డ్రాఫ్ట్ రోల్‌లో లాజికల్ ఎర్రర్స్ ఉన్న 50,000 మందికి, మ్యాపింగ్ కానటువంటి 5,000 మందికి నోటీసులు ఇచ్చి పత్రాలు సేకరిస్తున్నాం. దీనిపై ఓటర్లలో అవగాహన కల్పించాలి." --- ఇఆర్ఓ & జాయింట్ కలెక్టర్, కర్నూలు

**కృషి చేసిన బిఎల్ఏలకు ధన్యవాదాలు:**

ఎస్.ఐ.ఆర్ ప్రక్రియలో భాగంగా నిర్వహించిన ఇంటింటి సర్వేకు బిఎల్ఏలు (దీూూ), వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు విశేషంగా సహకరించారని, భవిష్యత్ కార్యాచరణలోనూ ఇదే బాధ్యతతో వ్యవహరించాలని ఇఆర్ఓ కోరారు.

పాల్గొన్న అధికారులు, ప్రజాప్రతినిధులు: ఈ సమావేశంలో కల్లూరు తహసీల్దార్ ఆంజనేయులు, పాణ్యం తహసీల్దార్ ప్రవీణ్ కుమార్, గడివేముల తహసీల్దార్ వెంకటరమణలతో పాటు వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు జి. రామకృష్ణ (సిపిఎం), జై మంజునాథ్ (జనసేన), ఛత్రపతి రెడ్డి (తెలుగుదేశం పార్టీ), సురేష్ (వైఎస్ఆర్‌సిపి), రజాక్ వలి (ఇండియన్ నేషనల్ కాంగ్రెస్) తదితరులు పాల్గొన్నారు.

## చింతకుంటలో అన్నదమ్ముల ఘర్షణ.. తమ్ముడు మృతి

● టీవీఎస్ స్కూటర్ కర్ర స్వాధీనం

నిందితుడు అరెస్ట్ ● పట్టణ సిఐ నాగరాజారావు



ఆళ్లగడ్డ ప్రతినిధి జూలై 31 పల్లె వెలుగు ఆళ్లగడ్డ పట్టణ పరిధిలోని చింతకుంట గ్రామంలో శుక్రవారం అన్నదమ్ముల మధ్య జరిగిన ఘర్షణ విషాదానికి దారితీసింది. గురువారం రాత్రి మద్యం మత్తులో కుటుంబ సభ్యులతో గొడవపడిన మధుశేఖర్ (36) అనంతరం అన్న మద్దిలేటితో వాగ్వాదానికి దిగగా, ఆవేశానికి లోనైన అన్న మద్దిలేటి కట్టెతో దాడి చేశాడు. తీవ్రంగా గాయపడిన మధుశేఖర్‌ను ఆళ్లగడ్డ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. హత్య చేసిన నిందితుడు మద్దిలేటిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. 24 గంటల్లో ముద్దాయిని అరెస్టు చేసిన పట్టణ పోలీసులు: తమ్ముడిని చంపిన కేసులో అన్నను పట్టణ పోలీసులు 24 గంటల్లో అరెస్టు చేశారు. ఇందుకు సంబంధించి సీఐ నాగరాజారావు మాట్లాడుతూ మృతుడు దారం మధుశేఖర్ భార్య, భర్తతో గొడవపడి అతనితో కాపురం చేయకుండా పుట్టింటికివెళ్లి తిరిగి రానందున అతను మద్యానికి బానిస అయ్యాడన్నారు.తల్లిదండ్రులను డబ్బుల కొరకు ప్రతిరోజు వేధించడం జరిగేదని సిఐ తెలిపారు. గురువారం రాత్రి తొమ్మిది గంటల సమయంలో మృతుడు మద్యం సేవించి తల్లిదండ్రులను డబ్బుల కొరకు వేధించారు. వారు నిరాకరించడంతో దీనికి అంతటి కారణం తన అన్న బాల మద్దిలేటి అని అతని ఇంటి వద్దకు వెళ్లి గొడవ పెట్టుకోవడం జరిగిందన్నారు. నిందితుడు బాల మద్దిలేటి కోపంతో తన తమ్ముడు మధు శేఖర్ తలపై కర్రతో కొట్టాడు. రక్తస్రావం అవుతున్న తమ్ముడిని తల్లిదండ్రుల దగ్గరికి తన స్కూటర్ మీద వదిలిపెట్టి నిందితుడు పారిపోవడం జరిగింది. తల్లిదండ్రులు మధు శేఖర్ ను హాస్పిటల్ కి తీసుకెళ్లగా డాక్టర్లు చూసి అప్పటికే చనిపోయారని చెప్పడం జరిగింది. కేసు నమోదు చేసుకొని నిందితుడు బాల మద్దిలేటి ని అదుపులోకి తీసుకొని కోర్టుకు హాజరుపరచనున్నట్లు సీఐ తెలిపారు. నిందితుని వద్ద నుంచి టీవీఎస్ ఎక్సెల్ స్కూటర్, దాడికి ఉపయోగించిన కట్టెను స్వాధీనం చేసుకున్నామని సీఐ నాగరాజారావు తెలిపారు. పట్టణ ఎస్సైలు బి చిన్న పీరయ్య, గౌడ్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

## డోర్ టు డోర్ కార్యక్రమాన్ని చేపట్టిన

● ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ ● మండలంలో పంచాయతీరాజ్ శాఖ తరపున రెండు విడతలుగా 4.45 కోట్ల రూపాయలు అభివృద్ధి పనుల కోసం హెచ్చించాం ● ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ ● ఆళ్లగడ్డ నియోజకవర్గాన్ని అభివృద్ధికి కేరాఫ్ అడ్రస్ గా చేసి చూపిస్తాం ● ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ



**ఉయ్యాలవాడ జూలై 31 పల్లె వెలుగు**








ఆళ్లగడ్డ నియోజకవర్గాన్ని అభివృద్ధికి కేరాఫ్ అడ్రస్ గా చేసి చూపిస్తామని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ స్పష్టం చేశారు. గడపగడపకు తెలుగుదేశం పార్టీ కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే శుక్రవారం కాకరవాడ గ్రామంలో పర్యటించారు. గ్రామానికి చేరుకున్న వెంటనే గ్రామస్తులు గ్రామ నాయకులు ఎమ్మెల్యే కు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా 15 లక్షల రూపాయల నిధులతో నిర్మించిన సిసి రోడ్డును ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం గ్రామంలో గడపగడపకు తిరిగి పార్టీ అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. ఉయ్యాలవాడ మండలంలో పంచాయతీరాజ్ శాఖ తరపున రెండు విడుతలుగా రు. 4.45 కోట్ల రూపాయలు అభివృద్ధి పనుల కోసం హెచ్చించామన్నారు. త్రాగునీటి సమస్యను పరిష్కరించేందుకు 20 లక్షల రూపాయలు, కల్వర్టు నిర్మాణానికి 45 లక్షల రూపాయలు, శుద్ధ మల్ల గ్రామ రహదారి నిర్మాణం కోసం రు. కోటి, ఆర్ జంబుల దిన్నె నుండి పెద్దమ్మ నూరు వరకు రెండు కోట్ల రూపాయలతో రహదారి నిర్మాణం చేపట్టడం జరిగిందన్నారు. గత వైసిపి ప్రభుత్వం గ్రామాల్లో రహదారులు మౌలిక సదుపాయాల అభివృద్ధిని పూర్తిగా నిర్లక్ష్యం వహించింది అన్నారు. వారికి దాచుకోవడం దోచుకోవడం తప్ప మరేది తెలియదన్న విమర్శించారు. సాధారణ కార్యకర్తలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామన్నారు. ఎమ్మెల్యే వెంట తెదేపా మండల కన్వీనర్ బోరెడ్డి రాజశేఖర్ రెడ్డి, మాజీ ఎంపిటిసి చిట్టెపు రాజగోపాల్ రెడ్డి, కూడాల నారాయణరెడ్డి, కర్రెపు రమేష్ రెడ్డి, కాకరవాడ గ్రామ నాయకులు భాషా, అధిక సంఖ్యలో పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పోలీసు అధికారులకు ప్రత్యేక ధ్యాన శిక్షణ కార్యక్రమం.

● సమర్థవంతమైన విధి నిర్వహణకు ధ్యానం అవసరం . ● మానసిక ప్రశాంతతతోనే మెరుగైన పోలీసింగ్... ● రిటైర్డ్ డీజీపీ శ్రీ ఆదిత్య ఆర్య ఐపీఎస్ గారు.



పల్లెవెలుగు కర్నూలు క్రైమ. కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆధ్వర్యంలో రిటైర్డ్ డీజీపీ ఆదిత్య ఆర్య కర్నూలు పోలీసు అధికారులకు శుక్ర వారం జిల్లా పోలీసు కార్యాలయంలోని వ్యాస్ ఆడిటోరియంలో ప్రత్యేక ధ్యాన శిక్షణ కార్యక్రమాన్ని




నిర్వ హించారు. ఈ సందర్భంగా రిటైర్డ్ డీజీపీ ఆదిత్య ఆర్య వారు మాట్లాడుతూ పోలీసు విధులు అత్యంత బాధ్యతాయుతమైనవని శాంతిభద్రతల పరిరక్షణ,నేరాల నియం త్రణ, బందోబస్తు, ఎస్కార్ట్, గార్డ్ డ్యూ టీలు, అత్యవసర పరిస్థితుల్లో పోలీ సులు నిరంతరం అప్రమత్తంగా విధులు నిర్వహించాల్సి ఉంటుందని తెలిపారు. విధుల వల్ల ఏర్పడే మానసిక ఒత్తిడిని అధిగమిం చడానికి ధ్యానం ఎంతో ఉపయో గపడుతుందని వివరించారు. డాక్టర్ అనంత మాధవ మోహన్ మాట్లాడుతూ ప్రతిరోజూ కొద్దిసేపు ధ్యానం చేయడం వల్ల మానసిక ప్రశాంతత, ఏకాగ్రత, ఆత్మవిశ్వాసం పెరగడంతో పాటు నిర్ణయాలు తీసుకునే సామర్థ్యం మెరుగుపడి, భావోద్వేగ నియంత్రణ పెంపొందుతుందని తెలిపారు. అడిషనల్ ఎస్పీ అడ్మి న్ హుస్సేన్ పీరవారు మాట్లాడుతూ పోలీసు అధికారులు, సిబ్బంది ధ్యానాన్ని దైనందిన జీవితంలో భాగంగా చేసుకోవాలని సూచించారు. శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ఆరోగ్యాన్ని కూడా సమానంగా కాపాడుకోవడం ప్రతి పోలీసు సిబ్బందికి అవసరమని పేర్కొ న్నారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీలు, సీఐలు, ఎస్సైలు వాలంటరీ టి చంద్రశేఖర్ నాయుడు పాల్గొన్నారు.

# మెగా డీఎస్సీపై వైసీపీది ఫేక్ ఉద్యమం : ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్



రాజమహేంద్రవరం, జూలై 31 (పల్లెవెలుగు దినపత్రిక) కూటమి ప్రభుత్వం చేపట్టిన 16 వేల మెగా డీఎస్సీ నియామకాలపై వైసీపీ నిరాధార ఆరోపణలు చేస్తూ ఫేక్ ఉద్యమం నడుపుతోందని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ విమర్శించారు. తిలక్ రోడ్డులోని రెడ్డీస్ కన్వెన్షన్ హాల్లో శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నారా లోకేష్ నాయకత్వంలో పారదర్శకంగా భర్తీ చేసిన ఉద్యోగాలపై వైసీపీ రాజకీయం చేయడం దారుణమన్నారు. రాజమహేంద్రవరం నియోజకవర్గంలో ఇప్పటివరకు 739 మందికి రూ.6.31 కోట్ల సీఎం సహాయనిధి సాయం అందించామని, మరో 94 దరఖాస్తులు సీఎంవోలో పరిశీలనలో ఉన్నాయని తెలిపారు. ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి కృషితో మోరంపూడి ఫ్లైఓవర్ పనులు ఆగస్టు 15 నుంచి 20 మధ్య ప్రారంభమవుతాయని వెల్లడించారు. నగరంలో రౌడీయిజంపై కఠిన చర్యలు తీసుకుంటామని, అవసరమైతే పీడీ యాక్ట్ నమోదు చేస్తామని హెచ్చరించారు. రోడ్ల తవ్వకాలపై అధికారులకు పునరుద్ధరణ ఆదేశాలు ఇచ్చామన్నారు. ఏపీ పేపర్ మిల్లు కార్మిక యూనియన్లు ఐక్యంగా ఉండాలని సూచించారు. అనంతరం బాధితులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. ఈ సమావేశంలో కూటమి నాయకులు నక్కా చిట్టిబాబు, కాశీ నవీన్ కుమార్, వర్రే శ్రీనివాసరావు, బుడ్డిగ రవి, తురకల నిర్మల, ఉప్పులూరి జానకిరామయ్య, ద్వారా పార్వతి సుందరి, కంటిపూడి శ్రీను, కొయ్యల రమణ, కడలి రామకృష్ణ, కంటిపూడి రాజేంద్రప్రసాద్, మొకమాటి సత్యనారాయణ, కొడమళ్ల శ్రీను, కోసూరి చండీప్రియ, కప్పల వెలుగు కుమారి, కరగాని వేణు, అగురు ధన్‌రాజ్, మళ్ల వెంకటరాజు, జవ్వాది మురళి, కేలం శ్రీను, దాస్యం ప్రసాద్, చింతా జోగినాయుడు, శివారెడ్డి, చాపల చిన్నరాజు, సలాది ఆనంద్, శ్రీలత, కానేటి కృపామణి తదితరులు పాల్గొన్నారు

# ఎల్‌నినో వేళ ఏలేరు ఆయకట్టును కాపాడతాం : మంత్రి నిమ్మల





జగ్గంపేట, జూలై 31 (పల్లెవెలుగుదినపత్రిక) సూపర్ ఎల్‌నినో ప్రభావంతో ఏలేరు ఆయకట్టు, ఈస్ట్ డెల్టా రైతాంగాన్ని కాపాడేందుకు ప్రభుత్వం యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టిందని జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభలతో కలసి జగ్గంపేట మండలం రామవరం వద్ద పురుషోత్తపట్నం ఎత్తిపోతల స్టేజ్-2 పంపింగ్ స్టేషన్‌ను, కిర్లంపూడి మండలం కృష్ణవరం పోలవరం ఎడమ కాలువ పనులను శుక్రవారం పరిశీలించిన అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు పర్యటిస్తున్నామని వెల్లడించారు. కాలువల్లో గుర్రపునాచు, పూడిక తొలగింపు పనులను తక్షణమే ప్రారంభించాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. చంద్రబాబు ముందుచూపుతో నిర్మించిన పురుషోత్తపట్నం ఎత్తిపోతల పథకమే ప్రస్తుతం ఆయకట్టుకు జీవం పోస్తోందని, రోజుకు 1,400 క్యూసెక్కుల నీటిని ఏలేరుకు తరలిస్తున్నామని చెప్పారు. నీటి కొరత దృష్ట్యా రైతులు క్రాప్ ఇన్సూరెన్స్ చెల్లించాలని కోరారు. ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ ఏలేరు ఆయకట్టు పరిరక్షణకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షుడు జ్యోతుల నవీన్, తుమ్మల బాబు, అడపా భరత్, బస్వా వీరబాబు, అడబాల భాస్కరావు, కన్నబాబు, ఎస్వీఎస్ అప్పలరాజు, పోతుల మోహనరావు, కొత్త కొండబాబు, జీను మణి బాబు, అడబాల వెంకటేశ్వరరావు, తోట రవి, తోట గాంధీ, అనుకూల శ్రీకాంత్, నీలం శ్రీను, పిల్లా చంటిబాబు, ఎన్ సి నరసింహ మూర్తి, ఇరిగేషన్ అడ్వైజర్ ఎం. వెంకటేశ్వరరావు, ఇరిగేషన్ ఎస్ఈ శ్రీనివాస్, పోలవరం ఎస్ఈ ఏసు బాబు, డి సి సి బి చైర్మన్ తుమ్మల రామ స్వామి, ఏలేరు ప్రాజెక్ట్ వైస్ చైర్మన్ కోటా నాని బాబు, ఇరిగేషన్ సిఈ చిన్నబాబు, ఈ ఈ రామకృష్ణ, శేషగిరి, డిఈ ఆనంద్ పాల్గొన్నారు

# గజరాజుల బీభత్సం రామకుప్పంలో వరి, మామిడి పంటల ధ్వంసం !

# అటవీ శాఖ అధికారులపై రైతుల ఆగ్రహం

చిత్తూరుజిల్లా ఇన్చార్జి రామకుప్పం, జూలై 31(పల్లెవెలుగుదినపత్రిక ):



చిత్తూరు జిల్లా రామకుప్పం మండలం లో ఏనుగుల దాడులు రోజురోజుకీ విపరీతంగా పెరుగు తున్నాయి. అటవీ ప్రాంతాన్ని ఆనుకుని ఉన్న గ్రామాల్లో గజరాజుల సంచారం రైతులకు కంటి మీద కునుకు లేకుండా చేస్తోంది. తాజాగా మండల పరిధిలోని ఎస్.గొల్లపల్లి గ్రామ శివార్లలో జంట ఏనుగులు బీభత్సం సృష్టించి, అన్నదాతలను తీవ్ర ఆందోళనకు గురిచేశాయి. రాత్రి సమయంలో విరుచుపడిన జంట ఏనుగులు గ్రామానికి చెందిన రైతు బాబు పొలాలపై గురువారం ఒక్కసారిగా దాడులు చేశాయి. చేతికి అందివచ్చిన వరి పంటను పూర్తిగా తొక్కేసి నాశనం చేయడంతో పాటు, తోటలోని మామిడి చెట్ల కొమ్మలను విరిచివేశాయి. దీంతో తమకు భారీగా పంట నష్టం వాటిల్లిందని రైతు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పెట్టుబడి పెట్టి కష్టపడి సాగు చేసుకుంటున్న పంట ఇలా ఒక్క రాత్రిలో ఏనుగుల పాలైతే మా బతుకులు ఎలాగని" బాబు కన్నీటి పర్యంతమవుతున్నారు. గ్రామస్తులు మరియు చుట్టుపక్కల రైతులు తెలిపిన వివరాల ప్రకారం, గత కొంతకాలంగా నిత్యం ఏనుగులు అటవీ గ్రామాల వైపు వస్తున్నాయి. పంట పొలాల వైపు వెళ్లాలంటేనే రైతులు వణికిపోతున్నారు. పగలు, రాత్రి తేడా లేకుండా ఏనుగులు సంచరిస్తుండటంతో ప్రాణ భయంతో పొలాలు చూసుకోవడానికి కూడా వెళ్లలేని దుస్థితి నెలకొంది. ఏనుగులు గ్రామాలను చుట్టుముడుతున్నా, పంటలను నాశనం చేస్తున్నా అటవీ శాఖ సిబ్బంది మాత్రం ఏమాత్రంపట్టించుకోవడం లేదనే ఆరోపణలు వస్తున్నాయి. స్థానిక రైతులు ఎన్నోసార్లు హెచ్చరించినా, రక్షణ చర్యలు చేపట్టడంలో అటవీ సిబ్బంది విఫలమయ్యారని విమర్శలున్నాయి. ఏనుగుల దాడి వల్ల సర్వస్వం కోల్పోయిన రైతు బాబును ప్రభుత్వం మరియు అటవీ శాఖ వెంటనే ఆదుకోవాలి. నష్టపోయిన వరి మరియు మామిడి పంటలకు తగిన నష్టపరిహారం అందించాలి. గ్రామాల్లోకి ఏనుగులు రాకుండా సోలార్ ఫెన్సింగ్ ఏర్పాటు చేయడంతో పాటు, ఎలిఫెంట్ ట్రాకర్స్ (ఏనుగుల కదలికలను పర్యవేక్షించే బృందాలు)ను రంగంలోకి దించాలి. రాత్రి సమయాల్లో గస్తీని ముమ్మరం చేసి, రైతుల ప్రాణాలకు, ఆస్తులకు రక్షణ కల్పించాలని మండల ప్రజలు ముక్తకంఠంతో కోరుతున్నారు.

# ఆర్యవైశ్య సంఘంలోకి బండి ఆత్మకూరు వాసులు



బండి ఆత్మకూరు పల్లె వెలుగు జూలై 31 : నంద్యాల జిల్లా ఆర్యవైశ్య సంఘం లోకి బండి ఆత్మకూరుకు చెందిన ఆర్యవైశ్యులకు స్థానం కల్పించారు. నంద్యాల జిల్లా ఆర్యవైశ్య సంఘం గౌరవ అధ్యక్షులు శ్యాంసుందర్ గుప్తా, రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ పొలిటికల్ చైర్మన్ కండి శ్యామ్ సుందర్ లాల్, జిల్లా ఆర్యవైశ్య సంఘం పొలిటికల్ చైర్మన్ బల్లాని వెంకట సత్యనారాయణ ఆధ్వర్యంలో ఎంపిక జరిగింది. జిల్లా ఆర్యవైశ్య సంఘం ఉపాధ్యక్షులుగా బండి ఆత్మకూరుకు చెందిన అయితా శేఖర్, ఉప కార్యదర్శిగా భూమా మురళీకృష్ణుడు లను ఎన్నుకున్నారు. సభ్యులుగా గుండా పుల్లయ్య, బచ్చు సునీల్ కుమార్ ను, బండి ఆత్మకూరు మండలం నుండి జిల్లా సంఘంలోకి ఆహ్వానించారు. జిల్లా అధ్యక్షులు సీనయ్య ఆదేశాల మేరకు వీరందరినీ జిల్లా సంఘంలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బల్లాని రమేష్ గుంతకందాల చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

# మైదుకూరులో సీనియర్ సివిల్ జడ్జి కోర్టు ఏర్పాటు చేయాలని న్యాయశాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ కు బార్ అసోసియేషన్ సభ్యులు వినతి.

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. కడప జిల్లా మైదుకూరు నియోజకవర్గంలో సీనియర్ సివిల్ జడ్జి కోర్టును ఏర్పాటు చేయాలని కోరుతూ మైదుకూరు బార్ అసోసియేషన్



ప్రతినిధులు ఆంధ్రప్రదేశ్ న్యాయశాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ ని నంద్యాలలోని మంత్రి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రాన్ని ఇచ్చారు . ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ మైదుకూరు పరిధిలో సీనియర్ సివిల్ జడ్జి కోర్టు లేకపోవడం వల్ల స్థానిక ప్రజలు, క్లయింట్లు, అలాగే న్యాయవాదులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మంత్రి ఫరూక్ దృష్టికి తీసుకెళ్లారు. ఇక్కడ కోర్టు ఏర్పాటు చేస్తే న్యాయసేవలు మరింత వేగంగా, ప్రజలకు అందుబాటులోకి వస్తాయని వివరించారు. ఈ విషయమై సానుకూలంగా స్పందించిన మంత్రి ఫరూక్ సమస్యను పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పట్టాభి రాముడు, సభ్యులు జ్వాల నరసింహ శర్మ, శ్రీనివాసులు, నాగిరెడ్డి, దాసరి బాబు, బాల వెంకటయ్య, రమణ మరియు ఇతర న్యాయవాదులు పాల్గొన్నారు.

# సిపిఐ జీపు జాతను జయప్రదం చేయండి.

(పల్లె వెలుగు న్యూస్ రిపోర్టర్ మహేష్) :- భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ జాతీయ సమితి




పిలుపులో భాగంగా ఈనెల ఆరవ తారీకు నుండి 15వ తారీకు వరకు జరుగు పాదయాత్రలు జీపు జాతాలు జయప్రదం చేయాలని కోరుతూ బనగానపల్లె నియోజకవర్గం అవుకు మండలం కేంద్రంలో సిపిఐ నియోజకవర్గ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా సిపిఐ జిల్లా కార్యదర్శి రంగ నాయుడు జిల్లా కార్యవర్గ సభ్యులు ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి సుంకయ్య జిల్లా కార్యవర్గ సభ్యులు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కే రాధాకృష్ణ సిపిఐ సీనియర్ నాయకులు సంజీవులు ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు సుబ్బారెడ్డి సిపిఐ బనగానపల్లె మండల కార్యదర్శి శివయ్య అవుకు మండల కార్యదర్శి నాగ ఆంజనేయులు సిపిఐ కొలిమిగుండ్ల మండల కార్యదర్శిసూర్యనారాయణ ఏఐటీయూసీ జిల్లా ఆర్గనైజ్ సెక్రెటరీ శివ బాలకృష్ణ ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎర్రి స్వామి నాలుగు మండలాల ప్రజాసంఘాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# స్కూల్ ఆయాల పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలి

## ఏఐటీయూసీ మండల కార్యదర్శి మహేష్

కొలిమిగుండ్ల, (తేదీ జూలై 31 పల్లె వెలుగు న్యూస్ ):- ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్న స్కూల్ ఆయాలకు నెలల తరబడి పెండింగ్‌లో ఉన్న వేతనాలను ప్రభుత్వం వెంటనే విడుదల చేసి, ప్రతి నెలా నిర్ణీత తేదీన జీతాలు చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని ఏఐటీయూసీ కొలిమిగుండ్ల మండల కార్యదర్శి మహేష్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అత్యల్పవేతనాలతోనే,కుటుంబాలనుపోషించుకుంటున్న స్కూల్ ఆయాలకు




జీతాలు కూడా నెలల తరబడి నిలిపివేయడం అత్యంత అన్యాయమన్నారు. విద్యార్థుల పరిశుభ్రత, పాఠశాల నిర్వహణలో కీలక పాత్ర పోషిస్తున్న ఆయాల సేవలను ప్రభుత్వం గుర్తించి, వారికి కనీస జీవన భద్రత కల్పించాలని కోరారు. పెండింగ్‌లో ఉన్న అన్ని వేతనాలను వెంటనే విడుదల చేయడంతో పాటు, భవిష్యత్తులో ప్రతి నెలా ఆలస్యం లేకుండా జీతాలు చెల్లించే విధంగా ప్రభుత్వం శాశ్వత చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. సమస్యలను ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తే ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపట్టాల్సి వస్తుందని మహేష్ హెచ్చరించారు.

Printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 EDITOR; M Mahesh Babu RNI No: APTEL/2012/46499Phone No :-9849499960,9059696959 Email id: Pallevelugunews9@gmail.com